Reg. No. 1118. విడివత్రిక రెండు అణాల

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 14-9-43 No. 139

సాలెర్నో యుద్ధం: మిత్రపురో గమనం : నాజీల ప్రతిఘటన

లండను, సెప్టెంబరు 13:—

దక్షిణ ఇటలీలో కలాబ్రియాలో మాంట్గామరీగారి అష్టమ బ్రిటిషుసైన్యము క్రోటోనును పట్టుకొని ముందుకు త్రోసికొని వచ్చుచున్నది. ఒక నంద మైళ్లు ప్రయాణము చేసిన ఐదవ అమెరికను సైన్యమును కలసికొన గలదు.

ఇట్లు బ్రిటిషు అమెరికను సైన్యములు సంధించిన కలాబ్రియానుండి జర్మను సేనలు ఉత్తరముగా పారిపోవుటకు మార్గము లేకపోవునను భీతిచేత సాలెర్నోవద్ద జర్మను సేనానియగు కెస్సెల్రింగుగారు అతి భీకరముగా పోరుచున్నారు.

కలాబ్రియానుండి జర్మనులు తమ సేనను విమానములపై తొందరగా జనుకకు జేరవేయుచున్నట్లు తెలిసినది.

ఇటలీనుస్యభాగంలో నేపిల్సుకు తూర్పున సాలెర్నో రేవులో ప్రవేశించిన మార్చు క్లెర్కు సేనాని ఐదవఅమెరికనుసేనను సముద్ర మురంకకు తరిమివేయుటకు జర్మనుటాంకు దళము లపూర్వదర్పముతో విజృంభించుచున్నవి. కాని ఇంతవరకు కార్యసఫలత గాంచలేదు.

దక్షిణ ఇటలీ-క్రోటోన్ స్వాధీనం

దక్షిణఇటలీలో ఒకపాదము కలాబ్రియా, ఇంకొకపాదము అప్పూలియా. కలాబ్రియాలో కటన్జారోకు 80 మైళ్ల ఈశాన్యమున క్రోటోన్ తమ వశమైనట్లు బ్రిటిషు ప్రకటన చెప్పుకొనెను. కలాబ్రియా దక్షిణ ప్రాంతము యావత్తు బ్రిటిషుస్వాధీనమునకు వచ్చినదని యర్థము క్రోటోనుండి అప్పూలియాలోనికి కోస్తామీదుగా ఒక రైలు మార్గము పోవుచున్నది. క్రోటోన్ రేవు మొదలనే బ్రిటిషుయుద్ధనౌకల దృష్టిని ఆకర్షించెను. ఐతే రేవు పాడుపడలేదు. బ్రిటిషువారు వాడుకొనుటకు వీలుగానే యున్నది.

కలాబ్రియాలో మాంట్గామరీగారు తమ సేనను గంటకొక మైలుచొప్పున ముందుకు నడిపించుచున్నారు. సాలెర్నోవద్ద గల అమెరికనుసైన్యమును సంధించు ఉత్సాహము వారి కార్యవేగమును అతిశయింపజేయుచున్నది. మూడురోజులలో వారి సేన శత్రువును నెట్టివేయుచు 70 మైళ్లు ప్రయాణముచేసెను. కొన్నివిమానాశ్రయములను పట్టుకొనెను. త్వరలో ఈ విమానాశ్రయములు బ్రిటిషువారికి అక్కరకు రాగలవు.

అప్పూలియాలో టారంటోకు వాయవ్యమున గల అల్టాముూరై త్వేజంక్షను, లీస్ విమానాశ్రయము బ్రిటిషువారిక్రిందకు వచ్చినవి. కలాబ్రియాలో బ్రిటిషుసేనవలెనే అప్పూలియాలోని బ్రిటిషుసేనకూడ ఐదవ అమెరికనుసేనను కలసికొను ప్రయత్నములు సాగుచునే యున్నవి. నేపిల్సుప్రాంతమున సాలెర్నోకు 5½ మైళ్లదూరమున, నేపిల్సునుండి అప్పూలియాలోని బ్రిండిసికి పోవు రైలుమార్గముమీద నున్న బాటిపాగ్లియాలో అమెరికనుసేన అడుగుపెట్టుచున్నట్లు ఆజ్జియర్సురేడియో తెలియుబరచెను. నేపిల్సు, బ్రిండిసీరైలుమార్గముమీద అప్పూలియాలోని బ్రిటిషుసేనయు, అమెరికనుసేనయు కలసికొనుటకు వీలున్నది.

అమెరికనులకు జర్మనులకు భయంకర యుద్ధము

అసలు ముఖ్యమైన యుద్ధము జరుగుచున్నది నేపిల్సుప్రాంతమున సాలెర్నోవద్ద, అమెరికనుల ఐదవసైన్యమును, జర్మనుసైన్యమునకును, తోస్తావద్ద గల జర్మను రక్షణలను భేదించి లోపలకు జొరబడుటకు అమెరికనులును లోపలకు రాకుండ సముద్రమువంకకు అమెరికనులను నెట్టివేయుటకు జర్మనులును తమ యావచ్ఛక్తిని వినియోగించుచున్నారు. జర్మనులు తమ టాంకులను విచ్చలవిడిగా వాడుచున్నారు. అమెరికనులను నావలమీద టాంకులను కొనివచ్చి చేర్చిరి గాని అవి ఇంకను యుద్ధములో పాల్గొనుచున్నట్లు వార్తలు లేవు. జర్మను టాంకుదళములను అమెరికనులు తమ సైపుణ్యముచేతను, తమ సైనికులను యుద్ధనావలును కాల్చిన ఫిరంగుల బలిమిచేతను వెనుకకు తరలించిరి.

సాలెర్నో సముద్రశాఖయొక్క తీరము పొడుగునను అమెరికనుసేన విడిసియుండుటతోపాటు, సాలెర్నోకు 5½ మైళ్ల దూరమున బాటిపాగ్లియాపట్టణము యొక్క మైళ్లవరకు లోపలకు త్రోసికొని వచ్చినది. అమెరికనులకు తగినంత బలమున్నది. సాలెర్నోనుండి నేపిల్సుకును ఇతర ప్రధాన పట్టణమునకును పోవుదారులు యుద్ధస్థలములుగా మారినవి. జర్మను లెచ్చట సైనను వెనుకకు తగ్గినను, బ్రిటిషువారు త్వరగా తరుముకు రాకుండ దారిలో ప్రేలుడుగనులు మిదలను అవరోధములను ఉంచుచున్నారు. మిత్రసేనలు నేపిల్సులో దిగుదురని ముందే జర్మను లూహించి సన్నద్ధులగుటవల్ల అమెరికనులతో పట్టు విడుకుండ పోరుటకు వారికి సమర్థత కలిగినది. సాలెర్నోనుండి లోపలగా కొన్నిమైళ్ల దూరమువరకు విస్తరించి యున్న కొండల వరుసలు వారికి

ఉత్తర ఇటలీలో పోరాటము

జర్మనుసేనవె ఇటాలియను సేన తెగబడుచున్నది

లండను, సెప్టెంబరు 13:—

ఉత్తర ఇటలీలో పడమర స్పీజియానుండి తూర్పున రావెన్నావరకు గల గీతకు దక్షిణమున టస్కనీరాష్ట్రమును లాతియో రాష్ట్రములో అత్యధికభాగమును నేపిల్సు ప్రాంతమువరకు గల అపూర్ణకొండల ప్రదేశమును బడాగ్లియో ప్రభుత్వముక్రిందనే ఉన్నవి. ఇంకను జర్మను లాక్రమింపగలుగలేదు.

నేపిల్సుకు దక్షిణమున గల ఇటలీ మధ్య దక్షిణభాగములను ఆక్రమించుటకు బ్రిటిషు అమెరికను సేనలు పాటుపడుచున్నవి. వాటి ఉద్దేశ్యము సఫలముకాగలదు.

ఉత్తర ఇటలీలో స్పీజియారావెన్నో గీతకు ఉత్తరమునను అన్నిస్థలములు జర్మనుల హస్తగతముకాలేదు. ఇచ్చట పియడ్మాంటు రాష్ట్రములోని ట్యూరినులో రామెలుగారి జర్మను సేనతో ఇటాలియను సేన హోరాహోరిగా యుద్ధముసాగించుచున్నది. ముఖ్యంగా ఈరాష్ట్రంలో జర్మనుల పట్ల ఇటాలియనుల ప్రాతికూల్యము మితిమీరినది. ప్రక్కరాష్ట్రమును లాంబార్డీలో కొమోనగర మింకను జర్మనులకు చిక్కలేదు. నైదులలోనుండి తప్పించుకొన్న మిత్రసైనికులు నిర్భయముగా రోడ్లమీద తిరుగుచున్నారు. ఇచ్చట మైలాను నగరములోను ప్రజలు జర్మనులపట్లతిరస్కారభావము ప్రకటించుచున్నారు. జర్మను లేర్పరచిన క్రొత్త ఫాసిస్టు ప్రభుత్వమునివ,వారికి తృణీకారముగా నున్నది. ఈ నూతన ప్రభుత్వ స్థాపనను వెల్లడించుచు జర్మను విమానాలు పడవేసిన కరపత్రములను వారు చించివేసిరి.

ఇటాలియనులకు జర్మనీ హెచ్చరిక

రోం రేడియోద్వారా జర్మనీ ఇటాలియనులను ఈవిధంగా హెచ్చరించినది:—

"ఇటలీ ముఖ్యభాగములింకను మా ఆధీనము కాలేదు. మాకు ప్రతికూలముగానున్న ఇటాలియనుల చర్యలవల్లనే, రోమును బలవంతముగా మేము ఆక్రమించుకొనవలసి వచ్చెను. ఇప్పుడచ్చట శాంతి నెలకొన్నది. మా ఆజ్ఞ మీరి వర్తించువారిని సైనికశాసనము ప్రకారం కఠినంగా దండింతుము.

రోడ్సు దీవి

దొడెకనీసు దీవులదగ్గరనున్న రోడ్సు దీవిలో జర్మనులకు ఇటాలియనులకు పోరాటము మొలకెత్తినది. ఇచ్చట ఇటాలియనులు 40 వేలు జర్మనులు 8 వేలమంది మాత్రమే. 800 మంది ఇటాలియనులే దీవినుండి వెలుపడి టర్కీలోదిగిరి. టర్కీ తాటస్థ్యధర్మమును ననుసరించి వారిని నిర్బంధములో నుంచెను.

జర్మనీ దృష్టి

రష్యానుండి మళ్లినది

స్టాకుహోం, సెప్టెంబరు 13:—

జర్మనీ దృష్టి రష్యానుండి మళ్లినదని చెప్పవచ్చును. రష్యానుండి మంచి జర్మన్ సేనలను బాల్కనులకు త్రోలినది. బాల్కనులు ఇటలీ రష్యాలను మధ్యనున్న దేశములు యుద్ధము చేయవలసినచోటు ఏడ్రియాటిక్ ప్రాంతమని జర్మనీకి నిశ్చయము కుదిరినది.

ఇటలీనుండి తూర్పుగావచ్చి బాల్కనులలోనికి మిత్రసేనలు ప్రవేశించి అచ్చట యుద్ధము మొదలుపెట్టినచో దక్షిణ యూరోపులోని బాల్కనుదేశములను దక్షిణ యూరోపులో ఇతర దేశములను యుద్ధమునుండి విరమించుటకు సిద్ధమగునను సంగతి జర్మనీకి తెలియక పోలేదు.

ప్రకృతి సిద్ధమగు రక్షణశ్రేణులుగా పనికి వచ్చును.

కాస్టెల్నోవోపై విమానదాడి

నేపిల్సు సాలెర్నోలకు సమీపమునగల కాస్టెల్నోవోజంక్షనుపై మిత్రవిమానములు బాంబులు గ్రుమ్మరించెను. సాలెర్నోప్రాంతములోని జర్మనులకు సప్లయిలు పోవుచు కాస్టెల్నోవోమీదుగానే యగుటచేత ఈ దాడిఫలితంగా ఆ సప్లయిలకు నిరోధ మేర్పడగలదు. కాస్టెల్నోవో నాలుగు రోడ్లు కలియుచోటు. ఈప్రదేశమున ఇతరముగ మంచిరోడ్లు లేవు.

సాలెర్నోప్రదేశముపైకి వెడలిన మిత్రవిమానములు ఏమి శత్రువిమానములను కూలనేసెను. ఫ్రానీనో కాలెట్టో పల్లిట్రిజులు గాను గూడ మిత్రవిమానదాడులకు పాత్రమైనవి.

బ్రియాంస్కులో రష్యానేనల ప్రవేశం

సోవియటుసేనలు సీపరునదిని దాటినవి

నాజీ సేనలతిరోగమనం

మాస్కో, సెప్టెంబరు 13:—

రష్యనుసేన బ్రియాంస్కు రైల్వేజంక్షను ఆక్రమించెనని అధికారరీత్యా రష్యనుప్రభుత్వం ప్రకటించెను.

జర్మను ప్రకటన:—

జర్మను వార్తాసంఘము నేడు సోమవారంరాత్రి యిట్లు ప్రకటించెను. బ్రియాంస్కునకు ఆగ్నేయంగా ఉన్న ప్రదేశంలో డెస్నానదిని నిన్న రష్యనులు దాటిరి. ఆనది పశ్చిమతీరమున ఒకరేవును ఆక్రమించుకొని స్థావర మేర్పరచుకొనిరి.

సీపరునదిని రష్యనుసేన దాటుట

రష్యనుసేన సీపరునది పొడుగునను ఉత్తరమునుండి దక్షిణమువరకు విస్తరించియున్నది. ఉత్తరమున స్మాలెంస్కు మొదలుకొని మధ్యలో కీవునగరము, దక్షిణమున నీపరోపెట్రోవ్స్కువరకు రష్యనుసేన విస్తరించియున్నది. అనేకచోట్ల యీ రష్యనుసేన ముందుకు చొచ్చుకొనిపోవుటకు ప్రబల ప్రయత్నముచేయుచున్నది. దక్షిణప్రాంతంలోనే జర్మను యుద్ధశ్రేణులు భగ్నమగుచున్నవి. రష్యను కాల్బలములు తీవ్రముగా ముందుకు దండెత్తి వచ్చుటవల్ల ఆధాటికి జర్మనుసేనలు నిలువలేకుండా ఉన్నవి. రష్యనుసేన టాంకుదళములతోను, విమానాలతోను, అశ్వికదళములతోను ముందుకు సాగుచున్నది.

బ్రియాంస్కు నగరమునుండి పోవుచున్న రెండు రైలు మార్గములను ఛేదించుటకు రెండు పెద్ద రష్యనుసేనలు బ్రియాంస్కు నగరమును చుట్టుముట్టుచున్నది.

బ్రియాంస్కునగరం రష్యనుల వశమైనతోడనే యీ రష్యనుసేన యావత్తు నీపరునదిమీదనే కేంద్రీకరింపబడును.

డానెజు నదీప్రాంతంలో.

డానెజు నదీప్రాంతంలో స్టాలినోనగరమునకు పడమరగా రష్యనుసేనలు దండయాత్ర సాగించుచున్నవి. 4 మైళ్లు మొదలు 9 మైళ్లవరకు ముందుకు పోయి 90 గ్రామములను ఆక్రమించెను. బోల్షయా యిసాంస్కు జిల్లాకూడా ఆక్రమించుకొనబడెను.

నెజాసువైపుకు 6 లేక 12 మైళ్లవరకు ముందుకు రష్యనుసేన వెళ్లినది. 40 జనపదములు ఆక్రమింపబడెను. ప్రటీ రైలుస్టేషనుకూడా ఆక్రమింపబడెను. చెర్నిగోవు ప్రాంతంలో యోమాగోరో అను జిల్లాకేంద్రస్థానం కూడా ఆక్రమింపబడెను.

ఫ్రిలూకీపైపుకు 10 లేక 12 మైళ్లవరకు రష్యనుసేన ముందుకుపోయెను. 140 జనావాసములు ఆక్రమింపబడెను.

రాస్లాలువైపుకు 2½ మైళ్లు లేక 3½ మైళ్లవరకు రష్యనుసేన ముందుకు పోగల్గెను. 40 జనావాసములకుపైగా ఆక్రమించెను.

బ్రియాంస్కువైపున రష్యనుసేన 6 లేక 9 మైళ్లవరకు ముందుకు పోయి 30 జనపదములను పట్టుకొనెను. ఇవాటు జంక్షనున్నూ బ్రియాంస్కు రైల్వేజంక్షనున్నూ పట్టుకొనబడెను. ఇవి రెండున్నూ డెస్నానది తూర్పు ఒడ్డున ఉన్నవి. కనుక బ్రియాంస్కు నగరములోనికి రష్యనుసేన సమీపించుచున్నది.

మార్షలు ఛాంగ్ కైషేక్

కొత్త చైనాప్రెసిడెంటు

చుంకింగు, సెప్టెంబరు 13:—

తాత్కాలికపు ప్రెసిడెంటుగానున్న ఛాంగ్ కైషేకుగారు నేటి సాయంకాలం జరిగిన సెంట్రలు కార్యవర్గకమిటీ సమావేశమందు చైనాప్రెసిడెంటుగా ఎన్నుకోబడిరి.

కమ్యూనిస్టు సమస్య

నేడు జరిగిన కేంద్రకార్యవర్గసంఘసభయందు ఛాంగుకైషేకుగారు రుసన్యశించుమ ఇట్లు చెప్పిరి.

చైనాలోని కమ్యూనిస్టు ఉద్యమమున గూర్చిన సమస్య కేవలము రాజకీయపక్షములకు సంబంధించిన స్వదేశీయవ్యవహార సమస్యయైయున్నది. కనుక. రాజకీయపక్షములు ననుసరించియే దానిని పరిష్కరించవలెను.

యుగోస్లావియాలో పోరాటాలు

జ్యూరిచ్, సెప్టెం 13:—

యుగోస్లేవియాలో బెల్గ్రేడు జాగ్రబులలో ఇటాలియనులకు యుగోస్లేవియనులకు కోరై జర్మనుల నెదిరించిరి. మాంటినీగ్రో కొండప్రదేశములోను ఇట్లే జరిగినది.

ఇటలీలో అంతర్యుద్ధానికి అంకురార్పణ

లండను, సెప్టెంబరు 13:—

ముసోలినీని గురించి జర్మనీ వెలువరచిన వార్తలు ఇటలీలో సంచలనము కలిగింపకపోలేదు. బడాగ్లియో ప్రభుత్వము ముసోలినీ ప్రభుత్వము ఇటలీకి రెండు ప్రభుత్వము లుండుటవల్ల వాటి మధ్య యుద్ధము తప్పదనియే ఊహించవలసి యుండును.

ఇటలీకి తానేర్పరచిన ఫాసిస్టుప్రభుత్వం ముసోలినీ ఆధిపత్యముక్రింద నుండు నని జర్మనురేడియో స్పష్టముగా ప్రకటన చేసెను.

స్యాగిసియుదం

సాలమూవా ఆక్రమణ

జపానుసేనలు ఎదిరించి పోరాడుటలేదు

సైరుతి పసిఫికు, సెప్టెంబరు 13:—

న్యూగినీలోని సాలమూవా విమానాశ్రయమును ఖాళీచేసి జపానుసేన పారిపోవుచున్నది. ఆస్ట్రేలియను అమెరికను పటాలములు సాలమూవావిమానాశ్రయమును ఆక్రమించెను. ఇంకను ఉత్తరంగా లాయిఅను ప్రదేశం జపానుసేనకు బలమైన స్థావరంగా ఉన్నది. అమెరికను సేనయున్ను ఆస్ట్రేలియనుసేనయున్ను ఆ ప్రదేశములో నుండి జపానుసేనను తరిమివేయుటకు చాలా ఒత్తిడిచేసి పీడించుచున్నది.

సాలమూవాను ఆక్రమించుటకు ఆస్ట్రేలియను అమెరికనుసేనలు వెల్లువవల్ల ప్రవహించుచుండిన ఫ్రాంసిస్కోనదిని దాటిపోయినది. లాయిలోని జపానుసేన పారిపోజాలదు.

లాయాలోని జపానుసేన ఎటువైపునున్నా తప్పించుకొని పారిపోజాలదని ఆస్ట్రేలియనుసేనాని యగు బ్లామీ గారు అన్నారు.

సాలమూవాను 25 మైళ్లు వాయవ్యంగా గాయీ కలదు. జపానువారి కీచట ముఖ్యమైన విమానాశ్రయం కలదు. ఇచటినుండి జపానుసేన పారిపోకుండా సముద్రతీరమందు మిత్రమండలివారి టార్పెడో బోట్లు కాపలా కాయుచున్నవి. ఇచటనున్న జపానుసైనికులను రక్షించుటకు న్యూ బ్రిటను మీదుగ నుండి జపానువారు కాపలా వేయుచున్నవి.

ఆస్ట్రేలియను సేన బుసునదిని దాటుచున్నప్పుడు జపానుసేన కించిత్తయినను ఎదురుదాడి సాగించలేదు. ఇది, చాలా చిత్రంగా ఉన్నది.

లాయీవద్ద దిగిన ఆస్ట్రేలియనులు

సెప్టెంబరు 4 లేదీని లాయీవద్ద ఆస్ట్రేలియను సైనికులు కొందరు దిగిరి. మిత్రమండలివారు నావలను మాచి అచటినుండి జపానువారు ఖాళీచేసి వెళ్లిపోయిరని అచటి ఆదిమనివాసులనువారు కొందరు చెప్పిరి.

సాలమూవాను ఆస్ట్రేలియనులు ఆక్రమించుటకై పోయినప్పుడు లాయీలోని జపానుసేన సాలమువావద్దకు ఆకర్షింపబడినదయ్యెను.

బూసూనదివద్ద జపానుగస్తీ సైనికులతో ఆస్ట్రేలియనుసైనికులు పోరాడుచున్నారు.

శత్రునావల ముంపు

న్యూ అయిర్లాండుదీవివద్ద శత్రువుల తాలూకు 300 టన్నుల పరకులనావ ముంచబడెను. కోలంబంగారా కోస్తావద్ద శత్రునావలు చిన్నవి 9 ధ్వంసం చేయబడెను. మరికొన్ని చెడగొట్టబడెను.

టానిబారుదీవివద్ద ఒక శత్రునావ (తోస్తానా) ముంచబడెను.

బల్గేరియా మంత్రివర్గం

లండను, సెప్టెంబరు 13:—

బల్గేరియా ప్రభుత్వ మంత్రివర్గ ప్రతిష్ఠంభన యీనాళరాత్రి పరిష్కారమైన దనియు వెనుక ఆర్థికసభ్యుడు డోబ్రిబాషిలావుగారు ప్రధానిగా నియమింపబడినదనియు హంగరీ టెలిగ్రాపు ఏజెన్సీ చెబుపుచున్నది.

మంత్రి ఐమెనోవుగారు విదేశాంగ మంత్రిగా నుందురు. జనరలు స్టాయిచేవుగారు బహుశా యుద్ధమంత్రి అయ్యెదరు.

జర్మనురేడియో ప్రకటన

జర్మనురేడియో ఇట్లు తెలిపెను:—

"సీనార్ ముసోలినీని పార్టీనియా దగ్గర ఒకదీవిలో నిర్బంధముం దుంచిరి. తర్వాత ఇటలీకి మార్చిరి. అచ్చటినుండి మావారు వారిని విడిపించి జర్మనీకి తీసికొనివచ్చిరి. ఇటలీకి ముసోలినీగారి ప్రభుత్వము మరల ఏర్పరతుము. నిన్న బంధనము క్రినిచేసినవారిని జర్మనునగరమునకు తెచ్చితిమి. ఆరువారములు ఖైదులో నుండుటవల్ల వారి మనస్సు క్షోభపడెను. ఇప్పుడు క్షోభతీరి చాలా సేపు సుఖముగా నిద్రపోయిరి. ఇటలీలో జరిగిన మార్పులను వారు తెలిసికొనిరి. నిర్బంధమునం దున్నపుడు బడాగ్లియో ప్రభుత్వము వారికి వార్తలు తెలియనీయలేదు."

హిట్లరు-ముసోలినీ సంభాషణలు

హిట్లరుతో ముసోలినీ టెలిఫోను ద్వారా సంభాషించెననియు వారి కుటుంబమును గూడ జర్మనుల ఎస్. ఎస్. దళములు చెరనుండి విడిపించి తెచ్చెననియు జర్మనువార్తా సంఘము ఎరిగించినది.

సీనార్ ముసోలినీ హిట్లరు కేంద్రస్థానమునకు పోవుచున్నట్లు ఫ్రెంచి రేడియో చెప్పినది. ముసోలినీ పెద్దకొడుకు విటోరియో ముసోలినీకూడ్ జర్మనీచేరుకొన్నట్లు తెలియుచున్నది.

బ్రిటిషు ప్రకటన

ముసోలినీ ఎప్పుడును మిత్రమండలి చేతిలో నుండలేదనియు బడాగ్లియో ప్రభుత్వమే వారిని, నిర్బంధమునం దుంచెననియు బ్రిటిషు ప్రభుత్వాధికారులు వెల్లడించిరి. సిసిలీలో వారు ఖైదీగాఉన్నట్లు పుట్టిన నదంతి అబద్ధము.

ముసోలినీ నిర్బంధ విముక్తినిగురించిన వార్త జర్మను కేంద్రస్థానమునుండి ప్రకటితమైనంతమాత్రమున నమ్మదగినది కాదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి అభిప్రాయపడుచున్నాడు. ఒకవేళ వార్త నిజమైనను అందువల్ల పరిస్థితులలో కలుగబోవు మార్పేమియు ఉండదని ఇతని సిద్ధాంతము. ముసోలినీ ఆధిపత్యముక్రింద, ప్రభుత్వమేర్పడినను ఇటాలియను ప్రజలలో ఎక్కువమందికి నానిపట్ల అభిమానము కుదురుగుట. మిత్రమండలి సాగించు దండయాత్రకును అందువల్ల వెనుబాటు తటస్థించదు. అది యథాప్రకారముగా సాగుచునే యుండును.

ముసోలీనీని తప్పించిన విధము

ముసోలీనీని తప్పించిన జర్మనుసేన ఆస్ట్రియను స్టార్మ్ట్రూప్సు నాయకుని నాయకత్వమున పనిచేసెను. నాయకుని, అతని క్రింద పనిచేసిన సైనికులను, హిట్లరు బిరుదములు లాసగి గౌరవించెను. ముసోలీనీని తప్పించి జర్మనులు విమానము మీద కొనిపోయి ఉత్తర ఇటలీలోని రామెలు కేంద్రస్థానమునకు మొట్టమొదట చేర్చిరి. ఈ సంగతులు బోధపడుచున్నది జర్మను ప్రకటనల మూలంగానే.

హాంకాంగ్‌పై అమెరికను విమానదాడి

న్యూయార్కు, సెప్టెంబరు 13:—

చైనాలోని అమెరికను విమానదళము నేటి సాయంకాలం, హాంకాంగుమీదకు బాడిబెడలి అచటి జపానువారి స్థావరముల నీదాను నిర్మాణములమీదను బాంబులువేసి తీవ్రనష్టమును కలుగజేసెనని చుంకింగు రేడియో ప్రకటించెను.

అంతర్జాతీయ సంబంధాలు

న్యాయము ధర్మములపై ఆధారపడి యుండవలెను

అమెరికా విదేశాంగవిధానము - కార్డెలుహుల్ వివరణ

వాషింగటను, సెప్టెంబరు 13:—

అమెరికా విదేశాంగ మంత్రియగు కార్డెల్ హుల్లుగారు అమెరికా విదేశాంగ విధానమును గూర్చి ఆదివారమునాడు ఈ క్రింది బ్రాడ్ కాస్టు ఉపన్యాసము గావించిరి:—

మనకు సంపూర్ణవిజయము కలుగునని యిప్పుడు నిశ్చయమైనను అయ్యుది కష్టసాధ్యమగుపని. అంత బలిష్ఠులుకాని మన శత్రువులు శీఘ్రముగా ధైర్యమును, శక్తిని కోల్పోవుచున్నారు. ఇటలీ యిదివరకే లొంగిపోయినది. మన ప్రధాన శత్రువులగు జర్మనీ జపానల కృతి కడలినను యింకను వారికి అపరిమితమగు శక్తిసామర్థ్యములు, సాధనసంపత్తికలదు. ఐరోపా, ఆసియా ఖండములలో విశాలములగు భూభాగములు వారిచేతులలో నున్నవి. వారిని జయించుటకు మిత్రమండలివారు యుద్ధరంగములలోను, దేశీయరంగములలోను యిదివరకు పంపెగూడ యెక్కువ తీవ్రతరములయిన ప్రయత్నములు గావింపవలసియున్నది.

ఈప్రయత్నములు గావించుటలో ప్రస్తుతము మనం మెదుర్కొనవలసిన సమస్యలను, మం దెదుర్కొనవలసియుండు సమస్యలను భాగుగా గ్రహించు టత్యవసరము. ఇటీవల మనదేశములో జరుగుచుండిన ఉదాత్తమగు పర్యవేక్షణవల్ల దేశముయొక్క విదేశాంగ వ్యవహారముల విషయమై మనవారెంత శ్రద్ధ వహించుచున్నారో స్పష్టమయినది. ఈ సమస్యల నన్నిటిని ప్రజలు అర్థముచేసుకొనుటకు గ్రహించినదానిని కార్యరూపమున నుంచవలెను. ఇట్లు చేయనిచో దేశక్షేమమునకును, దేశప్రజల జీవితమునకును తీరని భంగము వాటిల్లవచ్చును.

ప్రస్తుతాశయము

శీఘ్రవులకు సాధ్యమైనంత త్వరలో పరిచయటయే ప్రస్తుతము మన పరమాశయమై యున్నది ఇతర మిత్రమండలి దేశములలో శయముగూడ నదియే ఈ యాశయసిద్ధికై అందరము కలిసి పనిచేయుట కెంతేని యవకాశము కలదు. సైనికముగాను, ఆర్థికమునగాక పోకల మార్గములవల్ల ఉత్తర ఆఫ్రికా పెసిఫిక్ ద్వీపములకు, చైనాకు సహాయము పంపవీలయ్యెను. ఉత్తమ రాజ్యతంత్ర పరిజ్ఞానమును మనవారు ప్రదర్శించుట వల్లనే, మనము చేసిన ఒత్తిడివల్లనే ఉత్తర ఆఫ్రికా మనవశమయ్యెను. మనవత్తిడిని వీపీ నిర్లక్ష్యముచేసి, ఉత్తర ఆఫ్రికాను, ఫ్రెంచినావికాదళమును హిట్లరు మాస్తగతము చేసియుండినచో, హిట్లరు ఆశించినట్లు స్పెయిను జర్మనీతో కలిసినచో మధ్యధరా సముద్రాధిపత్యము మనశత్రువులకులభించియుండెడిది. మిత్రమండలివారిట్లు జరగనివ్వలేదు. ఈద్వారమార్గమునుండయిప్పుడు మిత్రమండలివారు ఐరోపాఖండముపై దండయాత్ర గావించుచున్నారు. తూర్పున రష్యావారి ప్రతిఘటనవలన దక్షిణపార్శ్వమున మిత్రమండలివారిపోటును హిట్లరు అపజాలక పోయినవిధమున మధ్యధరా యుద్ధచర్యలవల్ల హిట్లరు విమానబలము బలహీనమయ్యెను. సైనికముగా మిత్రమండలివారు గావించిన ఒత్తిడివల్ల జపాను సోవియటుపై దండయాత్రచేయ వీలులేకపోయెను.

టెహరాన్ అధికారులతోను, ఐస్లాండు ప్రభుత్వముతోను మనము ఒడంబడికలు చేసికొనుటచే ఉత్తర అట్లాంటిక్ ద్వారమార్గమును రక్షింప వీలయ్యెను. మన పై విశ్వాసము కలవారసుటచేతనే చైనావారు పట్టుదలతో జపాను నెదిరించుచున్నారు. కేవలము ఆర్థికసహాయముమాత్రమేగాక మనము చైనాకు సైనికసహాయము గూడ గావించియుంటిమి. చైనావారు ప్రతిఘటించుటవల్ల జపానుసేనలు విస్తారముగా చీనాలో చిక్కుకొనియున్నవి. లేకపోయినచో అవి మనపై ఉపయోగింపబడియుండెడివి. విజయమునకును, స్థిరమైన శాంతికిని చైనా చాలా సహాయము గావించుచున్నది.

విదేశాంగవిధానమున కాధారభూతములగు సూత్రములు

మన మనుసరించుచున్న విదేశాంగవిధానము మన ప్రజలలో పాతుకొనిపోయిన కొన్ని నమ్మకములపై నాధారపడియున్నది. వీనిలో ముఖ్యమైనవానిని కొన్నిటిని చెప్పెదను.

(2..వ పేజి చూడుడు)

ఉచితము ఉచితము

రంగు రంగుల ఉచితములు

చిరస్థాయి సౌందర్యములతో ప్రమమైన తళుకులతో మెరయు

10 సంవత్సరములు గ్యారంటీ. 300 లకు మించిన డిజైన్లుగల క్యాటలాగు ఉచితముగా పంపబడును

బి.ఎ.అండర్ సన్ 157, గిర్గాం రోడ్డు బొంబాయి

Opp. మెజిస్టిక్ సినిమా (A. P.) బొంబాయి 4.

పట్టుదుంపలు : 4 అంగుళ పొట్టు రు. 4-4-0.

ఏజెంట్లు కావలెను.



అమ్మకము జలలు

నం. 1. పతకములు ఫ్యాన్సీ సెంటరాలును రు. 7-8.
నం. 2. రాయిబొట్టిన ఆంగరం రు. 5
(9 కార్యాలకు బంగారపుది రు. 12-8-0)
నం. 3. కట్లా చెలాలుపులు జత రు. 5-8-0
నం. 4. పసుపార్లుగల చెలాపోసులు జత రు. 11-8.
నం. 5. రాళ్లుపాదిన చెలాపోసులు జత రు. 10-12.
నం. 6. బంగారపాల కాజులు జత రు. 3-8-0
నం. 7. కఫ్-లింకులు జత రు. 4-4-0
నం. 8. ఇంగ్లీషు క్లిప్పుగల రిస్టువాచీలునురు. 7-8

ప్రకటన

టైపిస్టు క్లార్కు కావలెను
(TYPIST CLERKS)

డో ఇండియా గవర్నమెంటు లేబరు డిపార్టుమెంటులో టైపిస్టు టెక్నికల్ ట్రైనింగుకు V ఫారమునకు తక్కువ గాని చదువు కలిగి యుండవలెను. ట్రైనింగుకాలములో జీతం రు 68-14-0. పనియువారు వెంటనే దరఖాస్తులు ఈ క్రింద అడ్రసుకు పంపవలెను, సెక్రటరీ:

ఆంధ్రా టైపు ఆఫీసు,
(Established: 1933)
టెక్నికల్ ట్రైనింగు సెంటర్ మిల్ వెంటరు,
పిసెంటురోడ్డు, :: బెజవాడ.



వేయించినవి శ్రేష్ఠమైన శాకా, మామూలు రకాల తక్కువ ధరలకు యింకా లభించు చున్నవి. గాయల్‌బోల్టు, టేబుల్‌డ్రాయిం, పీబెరీ.

అతిదర్జాగా మిక్కుటపేరి, వేయించబడిన యీనాణ్యమైన విత్తులు ప్రశస్తమైన నీలగిరినుంచి సెలెక్టుచేయబడినవి.

పాడిచేసినవి గ్లేన్సు టెడ్‌లేబిల్, వాల్యూమైనవి. పాడిచేసిన కాఫీ, నరసమైనధరలకు అభించును.

మేము మామూలుగా వస్త్రములకు టిన్నులలో సరఫరా చేయుచున్నము అవసరమైన ఆటంకములు అర్థం చేసికొనగలవి. కాని పరిస్థితుల్లకు భారీగా సరఫరాలు నుంచబడుచున్నవి.

Stanes

శ్రేష్ఠమైన

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మాదేశంలు ఏజంట్సు,
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజంట్లు: మెసర్సు ఖుర్సం బ్రదర్సు, 12 అండ్ 13, సైనాబజారు, మద్రాసు.

బ్రిటి యేజంట్లు:—అర్సుం అండ్ కో, కాంగేసెవ్, లండన్ లైన్సు, లెప్పాసలం బోర్డు, తిరుచునాపల్లి.

మంగళూరు యేజంటు:—ఎం. అలగప్పన్, మర్చెంట్సు యేజంటు, కైక్లేస్లెవన్ హుబుహాక్ యిల్ రోడ్, మంగళూరు.

తిరువనంతపురం యేజంటు:— ఎస్. కే. రామవారియర్, పదరల్ చుర్చంగు, తిరువనంతపురం.

తిరుచెంగోడు యేజంటు:— ఆర్. ఆర్. హరిహరన్, సంతి లాడ్జ్, సాలై, తిరుచెంగోడు.

వెల్లూరు యేజంటు:— విశ్వం బ్రదర్సు, కమిషన్ బజారు, వెల్లూరు.

కోయంబత్తూరు యేజంటు:— ది ప్రొవిన్షియల్ స్టోర్సు, రాజా స్ట్రీట్, కోయంబత్తూరు.

సేలం యేజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో, సేలం కాలనీ వైద్య వీధి, సేలం.

కాకినాడ యేజంటు:—ప్రాణం పురుషోత్తంగారు, మర్చంటు యేజంటు, కాకినాడ.

బెజవాడ యేజంటు:—ఎస్. నిజాంద్, మల్లప్పరాజు, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్సు, బెజవాడ.

మధుర యేజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ యేజన్సీ, 77, అమ్మన్ సన్నిధి వీధి, మధుర.

కార్లిలా
చాల సంరక్షణి

బిడ్డలకు కలుగు మలబద్ధకము, దద్దుర్లు, పురుగులు, నొప్పి, జ్వరము, బొడ్డులు, జీర్ణ మాంద్యాగ్నిమాంద్యములను నివారించుచున్నది. దంతోత్పత్తి సుఖవాదుకమగా జేయుచున్నది. బిడ్డలను బలాఢ్యులుగాను, జాడ్యవంతులుగాను జేయుచున్నది.

ఒక్క బాటిలు ఖరీదు రూ. 1-4-0
పుస్తకము ఉచితము

మన్నెజాన్సు—ది సర్జికల్ కెంబర్ అండ్ పెర్ఫిమరీ
రేసుకోర్సు, 250, మద్రాసు
హోల్సేలు:—జాజా అండ్ కంపెనీ, మద్రాసు
ఇతర యుర్వేదాల్లో అన్ని మందులందును లభించును.

సనామేహం, మేహ పొడలకు
పాలసుగంధిలేహ్యం

సనామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మగోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం.
20 తులా డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరి దేవి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద బ॥ ప్రథమ 1943 సం॥ సెప్టెంబరు 15 బుధవారం

బు॥ ప్రథమ ఉ 8-16 విదియ తె 6-20
ఉ॥ రా 7-55 శేష దక్షిణం ఉ 7-45 కు.

బు॥ తృతీయ సెప్టెంబరు 16 గురువారం

గు॥ తృ తె 4-55 శేష రా 7-3 దక్షిణ
ఉ 7-29 ల 9-1 కు ఉండ్రాళ్లతద్దె.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శు॥ పూర్ణిమ
మంగళవారము

యుద్ధానంతరం?

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమై నాలుగుసంవత్సరాలు ముగిసి, ఐదవసంవత్సరం ప్రవేశించడంతో మిత్రరాజ్యాలకు విజయావకాశాలు అధికంగా కన్పిస్తూన్నవి. యుద్ధం ఇంకా కొంతకాలం జరగవచ్చు. ఇదివరకు జరిగిందానికంటె ప్రచండంగా కూడా జరగవచ్చు. మిత్రరాజ్యాలింతవరకీ యుద్ధంలో చేసిన త్యాగంకంటేనూ, చూపిన సాహసంకంటేనూ ఇతోధికమైన త్యాగమూ, సాహసమూ ఇకముందు ప్రదర్శించవలసిన అవసరం ఏర్పడవచ్చు. విజయపథం ఎంత స్పష్టమైనప్పటికీ, ఎంత దుర్గమమైనప్పటికీ కొనసుకు విజయం మాత్రం తమకే నన్న విశ్వాసం మిత్రరాజ్యనాయకుల మనస్సులలో స్థిరంగా నెలకొన్నది. ఈ విశ్వాసం బలపడుతూ వున్న కొద్దీ మిత్రనాయకులు, ముఖ్యంగా ఆంగ్ల-అమెరికా దేశాల రాజ్యాంగవేత్తలు యుద్ధానంతర ప్రపంచ వ్యవస్థను గురించి పలువురు పలువిధాలైన సూచనలు చేస్తున్నారు. బ్రిటను అమెరికా ప్రభుత్వాల తరఫున చర్చిల్, రూజ్వెల్టులు అవకాశం లభించినపుడల్లా నూతన ప్రపంచ వ్యవస్థను గురించి ప్రస్తావించక మానడం లేదు. మొన మొన్ననే బ్రిటిషు ప్రధాని చర్చిల్ హార్వార్డు విశ్వవిద్యాలయంలో ఉపన్యసిస్తూ 'వెనుకచూపులేకుండా ముందుకు సాగిపోవలసిందే ననీ, ఇటుపైని యావత్ప్రపంచానికీ వర్తించేక్రమ వ్యవస్థగానీ, అరాజకంగానీ రెంటిలో ఏదో ఒకటి మాత్రమే రాజ్యమేలుతుం'దనీ 'భవిష్యత్సామ్రాజ్యాలు మనస్సామ్రాజ్యాలుగా వుండగల'వనీ, బ్రిటను, అమెరికాలు రెండూ నూతనవ్యవస్థలో యజమానులుగనే కాకుండా సేవకులుగ కూడా రడుచుకుంటూ ర'నీ సరళమైన, విశాలమైన ఉదారాశయాలు ప్రకటించాడు. రూజ్వెల్టు అధ్యక్షుడిదివరకే తానిర్వచించిన చతుర్విధ స్వాతంత్ర్య సిద్ధాంతాన్ని అనుమానించిన పంశయాత్ములపట్ల అసహనం కనబరిచాడు.

అమెరికా సం॥ రా॥ ప్రభుత్వ వుపాధ్యక్షుడు హెన్రీవాలసు ఆది నుంచీ భవిష్యన్నిర్మాణంలో హెచ్చుతగ్గుల మాట వుండరాదనీ, సర్వసమభావం ప్రవర్తిల్లవలె ననీ వాదిస్తూనే వున్నాడు. ఈ మధ్యనే వాలసుగారు రొకానొక ప్రసంగంలో 'ప్రపంచం యావత్తూ ఇరుగు పొరుగున నివసించే ఏక జనావాసమనీ, చైనాలో ప్రజలు పస్తు లుండటం గానీ, ఇండియాలో నిర్వ్యాపారం ప్రబలడం గానీ అమెరికా యొక్క సౌఖ్య, భద్రతలకు భంగకరమన్నారు. అమెరికా సం॥ రా॥ ప్రభుత్వ కార్యదర్శి మొన్న రేడియోలో అమెరికా అంతర్జాతీయ విధానాన్ని వివరిస్తూ నీతి, న్యాయమూ, స్వాంతంత్ర్యమూ మొదలైన మహోత్కృష్ట సిద్ధాంతాలను ఏకరువు పెట్టారు. 'మా కున్న దానిని మేము కోల్పోయేది లేదు. బ్రిటిషు సామ్రాజ్యం దివాలా తీయించటానికి నేను ప్రధానమంత్రిని కాలేదు'. అని మాన్సన్ హౌసు వుపన్యాసంలో ఆడిన చర్చిలు మాటలకూ, అతడే అమెరికా హార్వార్డు విశ్వవిద్యాలయంలో నూతనప్రపంచ వ్యవస్థను గురించి కావించిన సూచనలకూ కొంత భేదం కనుపించవచ్చు. క్వెబెకు సంభాషణలలో చర్చిలూ రూజ్వెల్టులు భారత రాజకీయ సమస్యను చర్చించకపోయినప్పటికీ, యుద్ధంలో విజయానికి ఆయా దేశాల ప్రజల సహకారం అవసరమన్న రూజ్వెల్టు మాటల వల్ల భారతీయులు కొందరు పూరటచెందవచ్చు. కాని, ఆసియాఖండంలోని కోటానుకోట్ల పరాధీన ప్రజలకీగంభీర ప్రకటనలు ఏమాత్రం వుత్సాహం కలిగించలేవనటం సత్యదూరం కాదు. మిత్రరాజ్యభాగస్వాములైన బ్రిటను, అమెరికా, రష్యా, చైనా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలెండు, దక్షిణాఫ్రికాల మధ్య పొసగుతూ వున్న సహకారాన్ని ప్రశంసిస్తూ కార్డెల్ హాల్ గారు శత్రుపరాజయమే ఈ వివిధ రాజ్యాల ఏకైకాశయ మన్నారు. హాల్ గారు పేర్కొన్న దేశాలీవరకే స్వాతంత్ర్యం అనుభవిస్తూవున్నవి. ఇవిగాక, అసంఖ్యాకులైన ఆసియాఖండపు పరాధీన ప్రజల భావ్యార్థ మేమో పేరు నిర్వచించలేదు. ముఖ్యంగా ప్రపంచ జనసంఖ్యలో పదవపాలున్న భారతదేశం యొక్క భవిష్యత్తు అంధకారబంధురంగానే వుంది. ఇలతదనుక భారతదేశపు సరిహద్దులకు బయటనే జరుగుతూ వచ్చిన యుద్ధం, ఇకముందు భారతదేశం నుంచే నిర్వహించబడబోతున్నది. భారతప్రజలలో రణోత్సాహం కలగజేయవలెనంటే, భారత స్వాతంత్ర్యాశయాన్ని ఆమోదించి, వెంటనే దానికి రూపకల్పన చేయవలసిన అవసరం లేదా? స్వపరిపాలనకు అర్హమని కార్డల్ హాల్ గారు నిర్వచించిన అన్ని షరతులనూ ఇండియా నెరవేర్చ సమర్థమై వున్నది. కాబట్టి, సత్వర భారత స్వాతంత్ర్య సంస్థాపనకు ఆటంకం వుండ నక్కరలేదు. న్యాయ సమ్మతమైన పరాధీన ప్రజల ఆశయాలను స్పష్టంగా అంగీకరించనంత వరకూ, నూతనవ్యవస్థను గురించి మిత్రరాజ్య నాయకులు చేసే ప్రకటనలు ఆసియాఖండ వాసులను అలరింపజాలవు. మిత్రరాజ్యభాగస్వాములలో ప్రధానులైన బ్రిటను, అమెరికాలు ఇందుకు మార్గదర్శకులుగా ముందునడవాలి. అది జరగనంతవరకూ, ఈ యుద్ధ మింతటముగిసినా, ప్రపంచం మరొక మహాసంగ్రామాన్ని చవిచూడక తప్పదు.

బీహారులో కూడా క్షామస్థితి ఏర్పడవచ్చును

పాట్నా, సెప్టెంబరు 13:—

బీహారులో కూడా బెంగాలులోవలె దుర్భరక్షామస్థితి ఏర్పడవచ్చుననియు, అట్టి పరిస్థితి రాకుండుటకు ముందు జాగ్రత్తతో బీహారుప్రభుత్వం తగు చర్యలు గైకొనవలెననియు కోరుతూ పాట్నా ఆహారసమితిలో ఒక తీర్మానము గానింపబడెను. ఇప్పటికే కొందరు తుద్బాధితులు పాట్నా ఆసుపత్రిలో చేర్చబడి రనియు, పరిస్థితి క్షీణించకముందే దేవనింగు అమలు పెట్టవలెననియు తీర్మానం కోరెను. బెంగాలువిధికి బీహారురాష్ట్రప్రజలు సహాయ్య మొసగవలెననియు నిన్నపము గావింపబడెను.

పెద్ద ఇటాలియను యుద్ధనావలు

ఒక్కటితప్ప తక్కినవన్ని బ్రిటిషు వశమైనవి

మాల్టా, సెప్టెంబరు 13:—

బ్రిటిషు ద్వీపమగు మాల్టాకు మరి ఆరు ఇటాలియను యుద్ధనావలు వచ్చినవి. వాటిలో ఒకటి పెద్దయుద్ధనావ (బాటిల్‌షిప్). దీనిపేరు గ్యూలియో సీజరీ. ఒక్క "కావర్" తప్ప ఇటలీకిగల మిగత పెద్ద యుద్ధనావలన్నియు బ్రిటిషు వశమైనవని చెప్పవచ్చును. క్రొత్తగా వచ్చిన ఆరింటిలో గ్యూలియో సీజరీగాక మిగత ఐదులో, నాలుగు, క్రిస్టోఫరీయర్లు, ఒకటి జలవిమానవాహకనౌక. గ్యూలియో సీజరీ వెనిసునుండి చాలా దూరము ప్రయాణముచేసి మాల్టాచేరెను.

మరి కొన్ని ఇటాలియను యుద్ధనావలు మాల్టాకు కాక పైప్రెస్ మొదలగు ఇతర బ్రిటిషుదేవులకు పోవుచున్నవి.

నాల్గవ భారతీయ డివిజనుకు లండనులో సన్మానం

లండను, సెప్టెంబరు 18:—

లండనునగరవాసులు నాల్గవభారతీయ డివిజను ప్రతినిధులకు యీవారం మాన్షను భవనమందు సన్మానించి గౌరవం జూపిరి. లండను మేయరు సర్ హామ్యూలు జోసఫ్ గారు వారికి స్వాగతం దెలుపుతూ, "మీరు చేసిన కార్యమునకు యింకనూ చేస్తున్నకీవకు వందనములు తెలుపుచున్నాము" అని అధికారరీత్యా చెప్పిరి.

లె॥ కు॥ ఆర్. బి. స్కాట్ గారి నాయకత్వమున యీ దళమువారిని లండను మేయరు తన భవనమగు మాన్షనుగృహమునకు స్వయముగా పిలుచుకొనిపోయి చూపిరి. నగరవాసులు ఉత్సాహముగా యీ దళమువారికి స్వాగతం దెలిపిరి.

దళమున కొసగబడిన సన్మానమునకు కలనలు స్కాట్ గారు కృతజ్ఞత దెలుపుతూ డివిజను చేసిన సేవ ప్రస్తుతించుచూ చెప్పిన వాక్యాలకు వందనములు దెలిపిరి. ఈ దళమును సన్మానించినవారిలో సేపాలుప్రధాని జనరలు స్మిఘూగారు మాజీ భారత సర్వసేనాని ఫీల్డుమార్షలు సర్ ఫిలిప్ చెట్వుడ్ గారు వుండిరి.

ప్రఖ్యాత యూబోటు కేప్టెను నిర్బంధము

వాషింగటన్, సెప్టెంబరు 13:—

అరుకొరాయలు అను బ్రిటిషు విమాన వాహకనావను టార్పెడో చేసి ముంచినందుకు జర్మనీ గౌరవించిన ప్రఖ్యాత యూబోటు కేప్టెను లె॥ ఫ్రెడెరిక్ గుగ్గెన్ బర్గర్ గారిని ఖైదు చేసియున్నట్లు అమెరికా వాకాశాఖ ప్రకటన యీవారం దెలుపుచున్నది. అతని జలాంతర్గామి బ్రెజిల్ కోస్తా వద్ద విహరిస్తుండగా అమెరికను పహరా విమానమొకటి దానిపై సూటిగా బాంబులు వేసి జలాంతర్గామిని నాశమొనర్చెను. గుగ్గెన్ బర్గరును యింకా 6 గురు నావికులను అమెరికను అధికారులు నిర్బంధించిరి.

ఇటలీపట్ల జపాను అసమ్మతి

లండను, సెప్టెంబరు 13:—

"బడాగ్లియో ప్రభుత్వము మిత్రమండలికి లొంగిపోయినందుకు రోము లోనున్న జపానురాయబారి ఇటాలియను ప్రధాన సైనికాధికారికి అసమ్మతి తెలియజేసెను" అని జర్మనురేడియో చెప్పుచున్నది.

కార్డెల్‌హాల్ ప్రకటన

(1-వ పేజి తరువాయి)

కొన్నెదను. (1) మానవకోటి అభిప్రాయములయెడల గౌరవము కలిగినట్టియు, స్వాతంత్ర్యమును వలనకలుగు భాగ్యతలను నిర్వహించు యోగ్యతను సంపాదించినట్టి ప్రజలందరు స్వాతంత్ర్యము ననుభవింపవర్తులు. (2) చిన్నవైనను, పెద్దవైనను అన్ని దేశములు న్యాయశాస్త్రరీత్యా సమానములు. (3) ఇతరుల హక్కులను కేంద్రీకరించు దేశముల అంతరంగికవ్యవహారములలో జెబుపలివారు జోక్యము కలిగించుకొనగూడదు. (4) వివిధ దేశములలో క్రమపరిపాలనము స్థిరమైనశాంతి యేర్పడవలసినచో అంతర్జాతీయ వివాదములను శాంతియుతముగా పరిష్కరించుకొనవలెను. అంతర్జాతీయ న్యాయసిద్ధాంతములను అంగీకరింపవలెను. (5) అంతర్జాతీయ సంబంధములు అనుకూలముగా నుండవలసినచో యెవ్వరిపైనను ఆర్థిక సంబంధమను విచక్షణ లేమియు చూపరాదు. (6) స్వేచ్ఛ, సమానత్వము, న్యాయము, నీతి, న్యాయశాస్త్రము అనువానిపై నాధారపడి వివిధదేశములు రుగు పొరుగు నారివలె సఖ్యభావమున మెలగునప్పుడే మన దేశము, ఇతరదేశములు, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక విషయములలో నభివృద్ధి పొందునవకాశ ముండును. మనజాతివారు నమ్ముచున్న సిద్ధాంతములలో నవి ప్రధానతమమైనవి. జాతీయ అంతర్జాతీయ వ్యవహారములలో అన్ని దేశములవారు ఈ సిద్ధాంతములను అమలుచేయ వీలగును. వీనిని అమలుచేయుటకు శాంతిశాసనములను అన్ని దేశములవారును తోడ్పడుచో ఈ దేశమునకును, ఇతర మిత్రదేశములకును శాంతి, సుఖము, భద్రత చేకూరును.

బెంగాల్‌లో 93వ సెక్షను

అమలుపెట్టే విషయమై ఆలోచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:—

బెంగాల్‌లోని ఆహారస్థితి అనుదినమూ అధికారులకు ఆందోళనను పెంచుతోందేగాని తగ్గుచున్నట్టు లేదు. ప్రాయోపవేశనిర్ణయాన్ని తప్పుకొని ఈ విషయమై అనుక్షణం ఆత్రంలో పరిస్థితులు తెలుసుకుంటున్నాడు. ఆహారసమస్యకు పంజాబులో వ్యవసాయదార్లు, వర్తకులు, పార్టీనాయకులు మొదలైన వివిధవర్గాల వారితో చర్చించి వచ్చాడు. బెంగాల్‌కు సహాయం చెయ్యటానికి తక్కువధరకు సరుకు ఇవ్వటానికి అంతా సమ్మతం చూపుతున్నారు. అయితే పంజాబులో అమ్మే సరకు, బెంగాల్‌లో అమ్మేసరకు అంతా వ్యత్యాసం వాళ్లకు ఆశ్చర్యం కలిగిస్తోంది. పైగా తాము పంపిన ఆహారపదార్థాలు అనుకున్నచోటికి, ఆర్డులకు చేరుతున్నవా అనే శంక వారిని పీడిస్తూనే ఉంది. పంజాబునుంచి తెల్లవారే సరికల్లా 80 వాగన్ల ధాన్యం కలకత్తాలో దిగుతోంది. వీటికితోడు సంయుక్తరాష్ట్రాలనుంచి వచ్చేది కొంతవుంది. కరాచినుంచి నౌకలపై వస్తూనే వుంది. బరిస్సానుంచి 4 లక్షల మణుసుల బియ్యం వస్తున్నయ్. 126 సెక్షను అమలు జరిపిన అంత ప్రయోజనముండేట్లులేదు. 93 సెక్షను క్రింద గవర్నరుపరిపాలన స్థాపించే విషయం ఆలోచిస్తూనే ఉన్నారు. ఈ విషయమై గవర్నరులైఖరిపై నిర్ణయం ఆధారపడి ఉంటుంది. వారంలోగా ఏదో నిర్ణయం జరుగుతుంది. వచ్చే కార్యవర్గసభలో బెంగాల్ స్థితి చర్చించబడుతుంది. (స్వ. వి)

అన్నిపట్నాలలో రేషనింగు

సర్ భోత్‌రామ్ నిశిత విమర్శ

సిమ్లా, సెప్టెంబరు 13:—

"అనుభవజ్ఞులు శ్రేష్ఠమైన మనుష్యులే. అయితే వాళ్లను పోషించటం చాలా వ్యయప్రయాసలకు కారకము. అందులో విదేశీయులైతే ఇక అడుగుతాడూ - తమ అనుభవాన్ని ఇక్కడ అమలు పరచటంలో చేసే తప్పులకు అంతూ పంతూ ఉండదు." అని పంజాబు రెవెన్యూ మంత్రి సర్ భోత్‌రామ్‌గారు సర్ థియోడర్ గారి ఫుడ్ పాలిసీ కమిటీ నివేదికపై చెప్పారు.

రేషనింగు విమర్శ

సర్ భోత్‌రామ్‌గారింకా ఇల్లా నెప్పారు:—బ్రిటనుకు ఇండియాకు ఎంతో అంతరముంది. అల్లాంటి సందర్భంలో అక్కడనుంచి అనుభవజ్ఞులను ఇక్కడకు దిగుమతి చేయించమని థియోడర్ కమిటీవారంటున్నారు. అక్కడివాళ్ళ అనుభవం ఇక్కడ నిష్ప్రయోజనం వాళ్ళ అనుభవం మాటలవరకే అయితే బట్టి న్యాయప్రయాసలకు కారకం. రేషనింగు అమలు జరపాలంటే స్థానికమైన లోటుపాట్లనూ, కష్టనిష్ఠురాలనూ, సాంఘిక బాధకాలనూ ఆసాంతం తెలుసుకొని ఉండాలి ధాన్యంనిలవ ఎక్కువగా ఉన్నచోట్ల కూడా రేషనింగు పెడతామనే మాట ఎక్కడా కనివిని ఎరుగనిది. అది చెడుగును కోరి తెచ్చుకోవటమే. ఇందువల్ల ప్రజలు నానా ఇబ్బందులకు లోనౌతారు. నిబ్బందికి అవసరమైన ఖర్చు, ప్రజలకు మితిలేని క్షోభ, కుటుంబానికి పర్యాప్తం ఎంతఅవసరమో కనుక్కోలేకపోవటం, శుభంవచ్చినా అశుభంవచ్చినా రేషన్లు లభించక ఇక్కట్లు, బ్లాక్‌మార్కెటు, లంచాలు, ఇల్లాంటివన్నో 'ఉన్నాయ్'.

అక్కరలేనిచోట ఈ కష్టాలు కోరి తెచ్చుకోవటం కూడదు. అవసరంలేని పట్నాల్లోగూడా రేషనింగు పెట్టడం అనవసరం. లోటు ఉన్నచోట తప్పనిసరే తప్పదు. పైగా బ్రిటను సామ్యం ఇక్కడవర్తించదు. చాలా భాగం అక్కడి ఆహారపదార్థాలు దిగుమతి చేసుకోవలసిందే. వచ్చే రావటంతోనే ధరలు నిర్ణయించి, ఫలానిచోట ఫలాని మొత్తమని నిర్ణయించవచ్చు. ప్రజల విద్యాప్రమాణంగూడా ఇంతకన్న హెచ్చే. ఇల్లాంటిపరిస్థితులలో అవసరంలేనిచోట్ల రేషనింగు పెట్టడమూ అక్కరలేని అనుభవజ్ఞుల కొనిరావడమూ అయుక్తం.

వ్యవసాయకుని స్థితి

కార్మికుల, కర్షకుల జీవనప్రమాణం హెచ్చినదన్నమాట పెద్ద మిథ్య. కార్మికులకి హెచ్చుజీతం ఇవ్వటానికి యజమానికి మనస్కరించదు. వ్యవసాయదారునకా నిజమైన ప్రయోజనం కలగటంలేదు. అధిక ద్రవ్యచలామణివల్ల లాభంపొందినవారు పారిశ్రామిక పెద్దలు, ఉత్పత్తిదార్లు మధ్యవర్తులు, కంట్రాక్టర్లు అధిక చలామణిని తగ్గించదలచుకుంటే వీళ్లదగ్గరనుంచి ప్రారంభించాలి. వీళ్ల లాభాలకు ఒక కట్టవేస్తే, ధరల నిలుకడకుగాని, సమీకరమైన జీతాలకోసంగాని అంతగా పాటుపడనవసరంలేదు. దేశంలో ఉత్పత్తిని పెంచి అనవసరమైన ఖర్చును తెంచివెయ్యాలి.

స్టాండర్డు వస్త్రాలు

క్రొత్తసరకు త్వరలో వస్తున్నది

మదరాసు, సెప్టెంబరు 14:—

మదరాసు నగరంలోను జిల్లాలలోను గూడ మిల్లు స్టాండర్డువస్త్రములు త్వరగ నెల్లిపోవుచున్నవి. నగరంలో సరకు చాలా సరకు అప్పుడే అయిపోయింది. గత మూడు నెలలో కోటాలో 110 లక్షల గజాలకు 80 లక్షల గజాలుమాత్రం వచ్చింది. ఆగస్టునుండి జనవరి వరకు ఆరు నెలల కోటా మొత్తం 1260 లక్షల గజాలలో బిన్ని, మేటూరు మిల్లులనుండి రావలసిన సరకు పదిరోజులలో మర్చింగు మాత్రం రాగలదు. బిన్ని మిల్సునుండి 35" వెడల్పు 14 సెం. మర్చింగు రాష్ట్రి మొత్తానికి 27 లక్షల గజాలు తయారయివుంది. అందు 21280 గజాలు మదరాసునగరానికి ఏర్పాటు చేయబడింది.

మేటూరు మిల్లులనుండి 49" మర్చింగు 20 × 30 సెం." రాష్ట్రి మొత్తానికి 28లక్షల గజాలు రానుంది. అందు మదరాసునకు 30,400 గజాలు.

మిల్లు స్టాండర్డు మర్చుకుడ్డలు ఎక్కువగిరాకీగా నున్నందున, చేమగ్గం స్టాండింగు మర్చింగు చెల్లనందున యికముందు చేమగ్గం స్టాండర్డు మర్చింగు నేయించరనియు, చీరలు దోతీలు మాత్రమే తయారుచేయించెదరనియు తెలియుచున్నది.

ఉద్యోగుల మార్పులు

డబ్ల్యు స్కాటు బ్రౌనుగారు స్పెషలు డ్యూటీ సభ్యులు స్పెషలు డ్యూటీనుండి రాగానే రివెన్యూబోర్డు 3 వ సభ్యులుగ నుండురు. సి. హెచ్. మాస్టరుమనబోర్డు స్పెషలుసభ్యులుగ నుండురు.

సింహళంరబ్బరుతోటలు

భారతీయులకు కూలిరేట్ల తగ్గింపుకు ఆక్షేపణ

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

సింహళంలోని రబ్బరుతోటలలో పని చేయుచున్న పనివాండ్లకు యివ్వవలసిన జీతములను చిన్న మొత్తములుగా విధించి యిచ్చుటకు సింహళం గవర్నమెంటు ఒకస్కీము తయారుచేసెను. అవి రెండు వారాలక్రిందట అమలులోనికి వచ్చెను. ఈ స్కీమును తయారు చేయుటకు పూర్వం ఇండియా గవర్నమెంటుతో సింహళం గవర్నమెంటు సంప్రదించలేదు. సింహళంలోని భారతీయ కార్మికులకు ఒక నిర్ణీత కనిష్ఠ ప్రమాణంకంటె తక్కువ కూలి చేట్లకు యివ్వరాదని ఒక షరతు నియమం ఉన్నది. కాని కనిష్ఠప్రమాణంకంటె హీనంగా యివ్వకు కూలిరేట్లను యివ్వడం షరతు నియమాలకు విరుద్ధం. కనుక యీవిషయమై అధిక్షేపించుచు ఇండియా గవర్నమెంటు కరపున ఆనీగారు సింహళం గవర్నమెంటుకు నివేదించిరి.

తోటలలోని ఏ పనివాండ్ల పనివిషయంలో యజమానులకు అసంతృప్తికలుగునో అట్టిపనివాండ్లను దండించుటకు ఆయాతోటల సూపరింటెండెంటుకు అధికారం ఉండవలెననికూడా తోటల ఆసాములు కోరిరి. అట్టివి అక్రమమని ఇండియాగవర్నమెంటు కూడదని అధిక్షేపించిరి. (స్వ. వి.)

ఇండియాలో యూరోపియను శరణాగతులు

ఇండియాప్రభుత్వ బాధ్యతలు

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

భారతదేశంలో బ్రిటిషు పౌరులైనవారును, మిత్రరాజ్యాలవారును, తటస్థరాజ్యాలవారును 9560 యూరోపియనులు శరణాగతులై యున్నారు. వీరిలో అత్యధికసంఖ్యాకులు పోలెండు నుంచి వచ్చినవారైయున్నారు. బర్మానుంచికూడా అధికసంఖ్యాకులు వచ్చిరి. ఈ రెండింటిలో బల్కాన్ దేశంనుంచి 2,600 మంది వచ్చిరి. టర్కీనుంచి 600 మంది యూరోపియనులు వచ్చిరి. 122 మంది ఇరాకునుంచి వచ్చారు. బర్మానుంచి వచ్చినవారిని పోషించే భారం బర్మా గవర్నమెంటు భరించుచున్నది. మిగిలినవారిని భరించేభారం ఇంగ్లాండు ప్రభుత్వం వహించును. ఈ వ్యవహార విషయములన్నియు ఇండియాగవర్నమెంటు యొక్క హోండిపార్టుమెంటు వశమునుంచి తొలగింపబడి, ఖండాంతర వ్యవహార శాఖవారికి వప్పజెప్పబడినవి. (స్వ. వి.)

బొంబాయి, సెప్టెంబరు 13:—

కోర్టుధిక్కారనేరముపై ఆలహాబాదు హైకోర్టు వారంటుమీద బొంబాయి సెంటినలు పత్రికసంపాదకుడు బి. జి. హర్నిమనుగారు యీ దినం అరెస్టు చేయబడెను. ఆతనిని పట్టుకొనుడు పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయి బొంబాయి రాజధాని ప్రధానమేజిస్ట్రేటు యెదుట రేపు ఉదయం 11 గంటలకు అతడు హాజరయ్యేందుకు జతిని నద్దనుండి యా. 1000 స్వంత పూచీ బాండు వెయ్యి రూపాయలకు మరొకని పూచీ బాండు తీసుకొని బెయిలు నొసగబడెను.

క్షామనిధి
ఆంధ్రపత్రికా
కార్యాలయానికి వచ్చిన
విరాళాల వివరం

మద్రాసు, సెప్టెంబరు 14:—

నేడు అందిన మొత్తములు

గోదావరిజిల్లా మాధవరం గ్రామంలోవసూళ్లు శ్రీజిల్లా ప్రగడ ప్రకాశరాయడుగారి ద్వారా	రు. 52-0-0
ఘూలిపూడి తడవర్తి బాపయ్య మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల వసూళ్లు	రు. 16-0-0
మచిలీపట్నం ఆంధ్రబాంకి ఉద్యోగులు శ్రీ భోగరాజు వెంకటరత్నంగారిద్వారా	రు. 14-0-0
గూడూరుబోర్డు హైస్కూలు విద్యార్థులు	రు. 20-0-0
సరిపల్లి అన్నపూర్ణగారు విజయనగరం	రు. 10-0-0
విజయనగరంలోని సంస్కృతి కళాశాల ప్రిన్సిపాలు	రు. 25-0-0
కావూరు వినయాశ్రమంనుండి తత్వానందజీవారు	రూ 7-0-0
చీరాల పోపు ఎంప్లాయిస్ యూనియను	10-0-0
ద్వారకాప్రసాద్. మధురై, మణిపురి	5-0-0
పరాంకుశం సీతారాం	5-0-0
యం. యస్. మహేశ్వరశర్మ గారు మందపాడు	25-0-0
పిఠాపురం హైస్కూలు 1 వ ఫారం విద్యార్థులు యస్. లక్ష్మణరావుగారిద్వారా	2-0-0
కే. వి. రామకృష్ణరావుగారు గుడివాడ	2-0-0
యల్. సుబ్బరామరెడ్డిగారు కలయికగొల్లు నెల్లూరుజిల్లా	35-0-0
శ్రీమతి నెల్లూరు భవానమ్మగారు కలయికగొల్లు నెల్లూరుజిల్లా.	25-0-0
గోగడ వసూలైన మొత్తం	రు. 8,228-1-8
వెరసి	రు. 8,481-1-8

దాదాపు 2 లక్షల రేషనుకార్డులు పంచబడెను

మదరాసు, సెప్టెంబరు 14:—

మదరాసులో బియ్యం రేషనింగు పద్ధతి ప్రారంభమైన సెప్టెంబరు 5 వ తేదీనాటికి చెన్నపురిలో మొత్తంమీద 194000 కుటుంబాలకు రేషనుకార్డులు పంచబడెను. అనంతరం కొన్నివేల తాత్కాలిక రేషనుకార్డులు కూడా యివ్వబడెను. వీటిలో స్వంతం బియ్యము దిగుమతిచేసే కుటుంబాలవారు చేరలేదు.

వెనుక ఉపనయములకు నిర్ణయించిన రేషనుయంత్రాలిట్లును, వివాహాలకు నిర్ణయించిన యంత్రాలిట్లును యిపుడు రెట్టింపుచేయబడెను. అనగా ఉపనయములకు 12యంత్రాలు, వివాహాలకు 120 యంత్రాలు యిక మీదట యిస్తారు. పరదేశస్థులకు సదావర్తుల నిమిత్తం గుళ్లకు రేషనులు యివ్వగలరు.

రేడియోలో బ్రిటిషువైమానికుల అభిప్రాయాలు

రేపు 15 వ తేదీని ఆకా. ఏ. యఫ్. వైమానికులు బ్రిట

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
బదరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (రయా) తణుకు, తూ॥గో॥

ఆధిక్యత
చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ
సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని
అరవింద
షర్టింగులు
ట్రౌజర్లు లూంగీలు
మంచి వస్త్రములు కొనగలందులకు ఈ మార్కు గమనించండి
అరవిందమే కట్టలు విడదీయండి
ఎక్కువ బట్టలు
AV. 4

పోలీసులకు దేవతా వరము

'శాంతి అశోక' సహాయముతో ఆమె పరిపూర్ణ ఆరోగ్యమును పొందుటయేగాక, నెలలోని ప్రతి రోజును మనస్వాస్థ్యమును, దేహ సౌఖ్యమును, పొందగలదు. దేవతలు ఆమెకు, దీని రన్న ఉత్తమమయిన ఇంకే వరమును అనుగ్రహించగలరు?

శాంతి అశోక
అత్యుత్తమ గర్భాశయరోగ నివారిణి
శాంతి కుటీరం
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా
నూతన యజమాని:—శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, ఏలూరు
S. A.—K. 4 TG.

రాయలసీమ ఖద్దరు పరిశ్రమకు ప్రోత్సాహం

శ్రీ రామచంద్రరెడ్డి కమిటీవారి సూచనలు

మదరాసు సమావేశములో చర్చనీయాంశములు

రాజమండ్రి, సెప్టెంబరు 10:— ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ నేల్లూరి సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు.

ఆంధ్రమహాసభ కార్యనిర్వాహక వర్గము యొక్కయు, స్థానీయ సంఘసభ్యుల యొక్కయు సమావేశములు యీ నెల 19 వ తేదీ ఉదయం 11 గంటల మొదలు మదరాసులో శ్రీబాగ్ నందు జరుగునని ఆహ్వానములు పంపబడినవి. శ్రీ బి. రామచంద్రారెడ్డి కమిటీవారి నివేదికను యోచించి అవసరము వెంబడి లోగడ అనంతపురములోను గుత్తిలోను చేయబడిన తీర్మానములను పునర్విమర్శించుటయే యీ సభయొక్క ముఖ్యోద్దేశము.

ఖద్దరు సరకు విడుదల

ఖద్దరు వుత్పత్తి పెంపొందింపజేసి తద్వారా క్షామపీడితులకు తోడ్పడుటకుగాను, క్షామనిధిలోనుంచి 20 వేల రూపాయలు ప్రత్యేకముగా వినియోగపరుచుటకు అనంతపురములో నిర్ణయింపబడినది. అక్కడి పరిస్థితులు గమనించుటకుగాను కార్యనిర్వాహక వర్గమువారి ఆజ్ఞానుసారము శ్రీ బి. రామచంద్రారెడ్డికమిటీవారు రాయలసీమలో (అనంతపురం సమావేశము జరిగిన తరువాత) సంచారము చేసినారు. కడపనూలు పరిశ్రమ రాయలసీమలో ఎచటవరకే విస్తృతముగా జరుగుచుండుటయు వేలు వడకునూలు పనివారి కుటుంబములు పోషింపబడుచుండుటయు, యీ మధ్య అక్కడ బట్టలకు రవాణా సరుపాయములు రద్దుకాబడుటచే నిలవ వుండిపోయి వుత్పత్తి వ్యాపారమంతయు కట్టివేయబడుటయు యీ కమిటీవారు గమనించినారు. లక్ష రూపాయిలపైగా సరకు నిలవవున్నది. నూలు వడవరందరు అన్నమో రామచంద్రాయని ఇంటిదగ్గర మలమలమాడుటయో లేదా గవర్నమెంటువారేర్పరిచిన కరవు సత్రములలో చేరుటయో తటస్థించుచున్నది. సరకు విడుదల అయితేనేగాని పని పునహ ప్రారంభించుటకు అవకాశములేదు. అందుచే ఆంధ్రదేశమందలి ప్రతి ముఖ్యపట్టణములోను, ప్రత్యేక ప్రదర్శనముల నేర్పరచియు యింటింటికి బట్టల నందజేసియు యితర విధములన సరకు విడుదల చేయించవలసినవని ఈ కమిటీవారు శిఫార్సు చేసియున్నారు.

గుత్తిలో సమావేశమైన కార్యనిర్వాహక వర్గమువారు, ఈకమిటీవారి శిఫార్సులనన్నిని బట్టల విడుదలకుగాను పదివేల రూపాయలు కాంక్షనుచేసినారు. గుత్తి తీర్మానమిట్లిధముగ నున్నది.

(1) రాయలసీమ ఖద్దరువుత్పత్తి ప్రదేశములో విరివిగా ఖద్దరు వస్త్రముల అమ్ముడుకాక నిల్వవున్నట్టున్నవి, వ్యాపారస్తులు వ్యాపారము నిలిపివేసినట్లున్నూ అందుచే కందలకొలది నూలువడకువారు, నేతగాండ్రు పనిలేక దుస్తరమగుకష్టములకు గురవుచున్నట్లున్న శ్రీ రామచంద్రారెడ్డి కమిటీవారివల్ల కార్యనిర్వాహక వర్గమువారికి తెలిసినది. ఈ నిల్వఖద్దరవిడుదలకు తోడ్పడవలసిందని లోనివిధముయిన భాధంతా పేక్షించకుండా కేవలము ధర్మబుద్ధితో నేతగాండ్రకు నూలవడకువారికి పనికల్పించి పరామర్శించుచు యీ వ్యాపారస్తులు సంసిద్ధులుగా నున్నట్టి పెట్టుబడిమొత్తము మా శ్రీ మేనవచ్చినట్లయితే వారు స్పష్టీకరించినట్లున్నూ తెలియవచ్చినది. యిటి పరిస్థితులలో ఆ పారిశ్రామికులకు తోడ్పడుట అత్యవసరమని విశ్వసించగా నిల్వయున్న ఖద్దరు అవసరమునుబట్టి కొనిగాని, యేజన్సీ కమీషను వగైరా మరతులమీద స్వీకరించిగాని తగు విధముగా సరకు చెలామణి చేయుటకు శ్రీ రామచంద్రారెడ్డికమిటీవారికి సర్వాధికారములు యిచ్చుచూ అందు నిమిత్తమై యుక్తకీర్తిని వ్యాపారపద్ధతులతో వినియోగపరచుటకుగాను పదివేల రూపాయలు శ్రీ రామచంద్రారెడ్డి కమిటీవారి స్వాధీనం చేయుటకు తీర్మానించడమైనది

(2) రాయలసీమ తరచుగా క్షామబాధకు లోనగుచు దుర్బలమగు యిక్కడ వుత్పత్తియగు ఖద్దరు మిగతా గృహపారిశ్రామిక వస్తువులకు యితరప్రాంతములలో తగు చలామణి చేయుటకు ఒక శాశ్వత సంఘము నెలకొల్పి ఈ పారిశ్రామికులకు ఉచితరీతిని తోడ్పడుట అవసరమని ఈ కార్యనిర్వాహకవర్గమువారు గ్రహించి అట్టి సంఘము నొకదానిని త్వరలో నెలకొల్ప ప్రయత్నములు గావించి సంఘస్థాపన గావించవలెనని శ్రీ రామచంద్రారెడ్డికమిటీ మరల కార్యసంఘము తీర్మానించడమైనవి.

ఈ విషయములన్నియు గమనించి ఖాదీ ద్వారా రాయలసీమ ప్రజ బాధితులకు తోడ్పడవలసిందని లోనివిధముయిన భాధంతా పేక్షించకుండా కేవలము ధర్మబుద్ధితో నేతగాండ్రకు నూలవడకువారికి పనికల్పించి పరామర్శించుచు యీ వ్యాపారస్తులు సంసిద్ధులుగా నున్నట్టి పెట్టుబడిమొత్తము మా శ్రీ మేనవచ్చినట్లయితే వారు స్పష్టీకరించినట్లున్నూ తెలియవచ్చినది. యిటి పరిస్థితులలో ఆ పారిశ్రామికులకు తోడ్పడుట అత్యవసరమని విశ్వసించగా నిల్వయున్న ఖద్దరు అవసరమునుబట్టి కొనిగాని, యేజన్సీ కమీషను వగైరా మరతులమీద స్వీకరించిగాని తగు విధముగా సరకు చెలామణి చేయుటకు శ్రీ రామచంద్రారెడ్డికమిటీవారికి సర్వాధికారములు యిచ్చుచూ అందు నిమిత్తమై యుక్తకీర్తిని వ్యాపారపద్ధతులతో వినియోగపరచుటకుగాను పదివేల రూపాయలు శ్రీ రామచంద్రారెడ్డి కమిటీవారి స్వాధీనం చేయుటకు తీర్మానించడమైనది

(2) రాయలసీమ తరచుగా క్షామబాధకు లోనగుచు దుర్బలమగు యిక్కడ వుత్పత్తియగు ఖద్దరు మిగతా గృహపారిశ్రామిక వస్తువులకు యితరప్రాంతములలో తగు చలామణి చేయుటకు ఒక శాశ్వత సంఘము నెలకొల్పి ఈ పారిశ్రామికులకు ఉచితరీతిని తోడ్పడుట అవసరమని ఈ కార్యనిర్వాహకవర్గమువారు గ్రహించి అట్టి సంఘము నొకదానిని త్వరలో నెలకొల్ప ప్రయత్నములు గావించి సంఘస్థాపన గావించవలెనని శ్రీ రామచంద్రారెడ్డికమిటీ మరల కార్యసంఘము తీర్మానించడమైనవి.

ఈ విషయములన్నియు గమనించి ఖాదీ ద్వారా రాయలసీమ ప్రజ బాధితులకు తోడ్పడుట యెట్లు అనునదియే 19 తేదీని మదరాసులో సమావేశమైనపుడు మహాసభాపతినిధులు నిర్ణయించవలసిన ముఖ్య విషయము.

గుంటూరు హైస్కూలు పరిస్థితులు

కమిటీసభ్యులకు విద్యార్థులకు ఘర్షణ

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు, సెప్టెంబరు 11:— గుంటూరు హిందూకళాశాల హైస్కూలు పరిస్థితులు మరింత విషమించినవి. ఈ దినము ప్రాతఃకాలము శ్రీయుత యేకా లక్ష్మీనరసింహము, (హైస్కూలు కమిటీ అధ్యక్షులు) మద్దిసుదర్శనము కార్యదర్శి. ఇతర కమిటీ మెంబర్లు స్కూలుకు విచ్చేసిరి. ఈదినము తాళమువగల కొట్టెదమనియు హెడ్ మాస్టరు గదిలోనున్న సామానులను బయటపంచాయతీదారుల ముందర చూపబడునని నోటీసు యిదివరకే హెడ్ మాస్టరు శ్రీ గాలి నారాయణరావుగారికి జారీచేయబడినది. కాని యీదినము వారు రాకపోవు కొందరు విద్యార్థులుచేరి కమిటీ మెంబర్ల మీద అధ్యక్షులమీద రాళ్ళురువ్విరి. శ్రీ యేకా లక్ష్మీ నరసింహముగారికి చెవివద్దగల జబ్బతగిలి రక్తము ప్రవహించెను.

కార్యదర్శి శ్రీ మద్దిసుదర్శనము పోలీసువారికి రిపోర్టుచేసిరి.

శ్రీయుత కృష్ణసోమయాజులు (రిటైర్డు హెడ్ మాస్టరు) విద్యార్థులను పిలిచి ఈలాగు వారు ప్రవర్తించిన తమచేర్లు స్కూలు రికార్డునుండి తీసివేయబడుననియు, పోలీసువారికి వశపరుప బడెదరనియు హెచ్చరించిరి.

కమిటీ మెంబర్లు హెడ్ మాస్టరు రూపు తాళము తెరవకనే ఇంట్లకు వెళ్లిరి.

కడపజిల్లాలో బియ్యము సరఫరా ఏర్పాటులు

కడప, సెప్టెంబరు 11:— కడప రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగా నున్న శ్రీ బి. వెంకటస్వామినాయుడుగారు రాయచోటి గ్రామములో బీదలకును, ముఖ్యముగా బియ్యంపై ఆధారపడియున్న ఇతరులకును, తాలూకాఆఫీసులో పెట్టబడి న్యాయమైన ధరలకు విక్రయింపబడు బియ్యము అంగడిద్వారా బియ్యము "అయిడెంటిటీకార్డు" ద్వారా బట్వాడా చేయుటకు తీర్మానించి, గ్రామమంతయు అయిడెంటిటీకార్డులు బట్వాడా చేసియున్నారు.

కామలాపురం సబ్ తాలూకా దేవరాజపట్టి మరి రెండు ఇతరగ్రామములనుండి కడప డివిజనల్ మేజస్ట్రేటుగారు ఇండియా రక్షణచట్టముక్రింద 50 పుట్లవడ్లు కమాయించిరి చేసియున్నారు.

కామలాపురము గ్రామములో అయిడెంటిటీకార్డుల మూలముగా డిప్యుటీ తహశీల్దారుగారు ప్రజలకు బియ్యము బట్వాడ చేయుచున్నారు.

విత్తూరులో రేషనింగు ప్రారంభము

చిత్తూరు, సెప్టెంబరు 10:— ఈదినము చిత్తూరుటవునులో బియ్యము కిర్సనాయిల్, ఈ రెంటికిని రేషనింగ్ ప్రారంభించబడినది. పట్టణమంతట పూర్తిగా కార్డులు పంచిబెట్టబడలేదు. కార్డులుచేరిన వార్లకందరకు ఆయావార్డులలో పైన రెండు వస్తువులున్ను యివ్వబడుచున్నవి.

పోలీసుకాపలానుండి ఖైదు తప్పించుకొనిపోవుట

బెజవాడ, సెప్టెంబరు 12:— బసవరాజు సుబ్బారావుగారు జాతీయ నారాయణరావుగార్లవద్ద నిషేధకరపత్రములు దొరికెనన్న కేసున్నూ, వి. జి. కులకర్ణి, పాటి రామకృష్ణారావుగారు, సూరిపనేని శేషగిరిరావు అను ముద్దాయిలు మూడు మాడములక్రింద అరస్టుచేసి పెట్టిన కేసున్నూ బెజవాడ సబుకలెక్టరుగారి ఎదుట విచారణకువచ్చెను. సబ్ కలెక్టరు కొత్తగా వచ్చినందున వారికి పనిగ్రహించుటకు తిరిగి వాయిదా వేయబడెను.

ఇందు వి. జి. కులకర్ణి గారు తప్ప మిగతా వారందరును జామీనుమీద యుండిరి. వీరు నిన్నటిరోజు వాయిదాకు బందరునుండి తీసుకురాబడిన కేసు వాయిదాపడిన తరువాత సబుజయిలుకు తీసుకు వెళ్లుచుండగా వీరు బ్రిటిషు గోడ్సు ప్రకాశంగోడ్సు కలియు చౌకునందు పోలీసుకస్టడీలో నుండి తప్పించుకు పారిపోయిరి. వీరినిమిత్తం పోలీసువారు షుమారు పదిమంది జట్లలో వెదకుచున్నారని తెలియుచున్నది.

రాజకీయ ఖైదీల విడుదల

నిడుబ్రోలు, సెప్టెంబరు 11:— తెనాలితాలూకా అమృతలూరు వాస్తవ్యులను శ్రీ రాపర్ల శివరామకృష్ణయ్యగారిని ప్రభుత్వమువారు వారి శిక్షాకాలము పూర్తి అయినందున అలిపురం సెంట్రలు జైలునుంచి విడుదల గావించిరి.

పొన్నూరు వాస్తవ్యులను శ్రీ పాతూరు సుబ్బయ్య శాస్త్రిగారు ప్రభుత్వమువారికి అలిపురం జైలునుంచి విడుదలచేయబడి యిచ్చటకు వచ్చిరి.

సత్తెనపల్లి తాలూకాలో తిండికి కటువు

అధిక ఆహారోత్పత్తి విషయమై ప్రభుత్వంవారి వింతవైఖరి

సత్తెనపల్లి, సెప్టెంబరు 12:— సత్తెనపల్లి తాలూకా రైతుసంఘం కార్యదర్శి మోగుల అమరారెడ్డిగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ తాలూకాలో క్రిందటి సంవత్సరం కూడా వర్షాలు లేక చాలభాగం పంటలు లేవు ఈ సంవత్సరం సకాలంలో పైర్లు పడ్డా, ఆగస్టుచివరవరకు వర్షాలు లేక అచ్చంపేట బెల్లంకొండ ఫిర్కాలలో పైర్లు పూర్తిగా ఎండిపోయినవి జులయిలో వచ్చిన కృష్ణవరదలవల్ల తీరప్రాంతంలో 100 ఎకరాలలో ఆహారపంట పోయింది మిగతాఫిర్కాలలో అర్ధపంట మాత్రమే పండింది. ప్రస్తుతం విపరీత వర్షాలవల్ల పండినజొన్న సజ్జపైర్లు కోసుకొనే వీలుకాకుండా చెడిపోకున్నవి. ఈ వర్షంవల్ల లాభంకంటె నష్టం యక్కువ కలిగింది. యీ తాలూకాలో ఎప్పుడు కూడా తాలూకాకు సరిపోయే ఆహారపంట పండుటలేదు. వైజాగ్, సంద్యాల, రాజమండ్రినుండి జొన్నలన్నూ కృష్ణా గుంటూరులనుండి బియ్యమున్నూ దిగుమతి అవుతూ ఉంటుంది. ఈ సంవత్సరం వైజాగ్, సంద్యాలలనుండి జొన్నలు రానందున ఎప్పుడూ జొన్నలు తినేవారుకూడా బియ్యమే తినవలసివచ్చింది. వీటిధర పేదజనులు కొనలేనంతగా ఉన్నది. కొన్ని సటుంబాలు దినపస్తులతో అర్ధాకలితో కాలం గడుపుకున్నారు.

విషాదకర పరిస్థితులు

ఇప్పటికే దేశంలో కరవుసమస్య తీవ్రరూపం దాలుస్తున్నది. బెంగాలు, రాయలసీమలనుండి భయంకరవార్తలు వస్తున్నవి మనప్రక్కనే పల్నాడు, వినుకొండతాలూకాలలో ప్రజలు కరువుకు గురియగుచున్నారు. ఈమధ్య పల్నాడుతాలూకా అగ్రహారం నుండి పనులు దొరకక దినపస్తులతో కాలం గడపలేక నూలికొరకు నూగానితాలూకాలకు వెళ్లి అద్భుత పనులు దొరక్క తిరిగివస్తూ రెండుదినాలనుండి తిండిలేని 25 మంది సుదాస్తులు 6 తేదీరాత్రికి మేడికొండూరు చేరారు. వారిస్థితిని అక్కడి యువజన సంఘంవారు తెలుసుకొని అన్నం మజ్జిగ సేవచేసి ఆరాత్రి తిండిపెట్టి మరుసటిదారిబత్తేనికి మనిషికి సోలెడుబియ్యం ఇచ్చి పంపారు. మనతాలూకాలో కూడా రోజురోజు ఈ పరిస్థితులే విషమరూపం దాలుస్తున్నవి.

ఒక్కపణిదంగ్రామంలో లెక్కలు వేస్తే 2800 జనాభాకు రెండుసెలలకు 1200 బస్తాలు ధాన్యంకావలసియుండగా ప్రస్తుతం 340 బస్తాలధాన్యంమాత్రమే వున్నది. యిదే క్రిందటిసంవత్సరం పంటపండిన గ్రామంలో విధంగా తాలూకా పరిస్థితి అంచనా వేస్తే వచ్చేపంటకూడా కలుపుకొని తాలూకాకు 3,4 నెలలకుమాత్రమే తిండిసరిపోవుంది. మిగతా 9 నెలలకు యితరచోట్లనుండి కొనుమతి చేసుకోవలసిందే. యీ సమస్యను సమైక్యతతో పరిష్కరించుకోకపోతే యీ తీవ్రరూపం దాల్చి వున్నవాళ్లమధ్య లేనివాళ్లమధ్య, పట్టణాలకు పల్లెలకు అంతఃకలహంగా మారి గ్రామాలఐక్యత విచ్ఛిన్నమయిపోయింది.

ప్రభుత్వవైఖరి

ఈ సమస్యను పరిష్కరించుటలో ప్రభుత్వం చేతగానితనం పూర్తిగా బయటపడింది అధికాహారోత్పత్తి కావాలని చెపుతూనే బంజర్లు సాగుచేసినచోట్ల పెనాల్టీలు వస్తుంది. వ్యవసాయశాఖద్వారా ఎరువులకు యిచ్చే అప్పులు మెట్టతాలూకాలలో పిల్లరి మార్పిసెలలో యివ్వవలసియుండగా మెరవరకు అప్పులు లేవని గడిపారు రైతుసంఘాలే ఘోరాలు అప్పులు వేయించాలని దరఖాస్తులు పెడితే యింతవరకే ఇందుసెలలైనా అప్పులు మంజూరుచేయగలరు. అధికాహారోత్పత్తిచేసేది ప్రభుత్వోద్యోగులు కాదు, రైతులేనని గమనించుట లేదు. ఇందుకు ప్రజలెట్లోయందు చొరవ తీసికోవాలి.

భద్రాచలప్రాంతాలలో పెద్దపులుల బాధ

భద్రాచలము, సెప్టెంబరు 10:— భద్రాచల ప్రాంతారణ్యములందు పెద్దపులులు విపరీతముగా ప్రబలి గ్రామములకు చుట్టుపట్లనే యుండి పశుజాలమును చంపి తినుట ప్రతిరోజును జరుగుచుండెను. ఒక్కొక్కసమయమున 3 లేక 4 గోవులను చంపుట తటస్థించుచుండెను. ఇదివుట్లుండ పశుకాపరులను కూడా బెదిరించి, నూతి కురికి తినుటయు జరుగుచుండెననియు, కాని మనుష్యులను తిను పులియని ప్రజల అనుమానపడుచుండిరి. చుట్టుపట్ల కోయగ్రామాలలోకూడా కొంతమంది గాయపడినట్లున్నూ, మరికొందరు పశుకాపరులు దాటల్ల బాధితులైనట్లునూ తెలియవచ్చుచుండెను.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

హిందూపురము కవిమానవరు బదిలీ

హిందూపురము, సెప్టెంబరు 11:... స్థానిక మునిసిపలు కవిమానవరు జనాబ్ హైదరాలిఖాన్ బి. ఎ. గారు ఈ పురము నుండి పాలకొల్లుకు మార్చబడిరని ఉత్తరువులు వచ్చియున్నవి. పోయినెల 23 వ తేదీ ఈ పురపాలకసంఘమువారు కవిమానవరుగారిపై విశ్వాసరాహిత్యతీర్మానము చేసియుండిరి.

గుంటూరులో సినీమానటికి సన్మానం

గుంటూరు, సెప్టెంబరు 10:— ఈదినము నేమనలో భారతీయ పరిశ్రమ ప్రదర్శన హాలులో శ్రీయుత కూర్మ వేణుగోపాలస్వామిగారు గుంటూరు డ్రమాటిక్ క్లబ్ ప్రారంభోత్సవము జరిపిరి.

ఈ నాటకసంఘము స్థాపించిన యువకులను వారు అభినందించిరి. ప్రఖ్యాత నటీమణి శ్రీమతి వి. రాజేశ్వరీదేవి (బెజవాడ) గారికి ఈ వారము శ్రీమతి స్వారకబాయి ఎం. బి. బి. ఎస్. గారి అధ్యక్షతక్రింద సన్మానము జరుపబడెను. గుంటూరు డ్రమాటిక్ క్లబ్ తరపున శ్రీయుత గొత్తూరి సీతారామశాస్త్రిగారు సన్మాన పత్రం సమర్పించిరి.

తాడేపల్లిగూడెంలో మశూచికము

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 11:— తాడేపల్లిగూడెం ఏరియాలో నిన్నటి వరకు మశూచికము 7 గురికి కనుపించి అందు ఇద్దరు మరణించిరి. స్థానిక సానిటరీ ఇన్స్పెక్టరు శ్రీ సుంకర అమ్మిరాజుగారు తగు చికిత్సలు చేయుచున్నారు.

గుంటూరు

సెప్టెం 11:— నిన్న సాయంకాలము పారిశ్రామిక ప్రదర్శనహాలులో గుంటూరు డ్రమాటిక్ క్లబ్ వారు 'ప్రతిమాసుందరి' నాటకం ప్రదర్శించిరి.

క్రీయుతులు పి. యస్. శాస్త్రి, కాళీదాసు, రంగారావు, రవి, చంద్రశేఖర, కాంచనలత, స్నేహప్రభ, ప్రమీల బాగుగ నటించిరి.

భీమవరం

సెప్టెంబరు 9:— శ్రీజాంపూడి గంగయ్య మెమోరియల్ మిడిల్ స్కూలు మానేజరుగారను శ్రీ జాంపూడి కేశవరావు జమీందారుగారియొక్క జన్మదినోత్సవము నేటి దినము మిడిలుస్కూలు భవనమున, 'గాండీవం' పత్రికసంపాదకులు శ్రీ చంగల్వ సత్యనారాయణగారి అధ్యక్షతన జరుపబడెను. పలువురు శ్రీవారి దాతృత్వమును కొనియాడి ప్రశంసించిరి.

కడప

సెప్టెంబరు 12:— స్థానిక మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నుండిన సయ్యద్ అమర్ దీన్ సాహెబ్ గారిని మొదటి అసిస్టాంటుగా పేరొందులకై హైస్కూలు బాలు లెల్లరు తమ సమ్మతిని తెలుపుటకై శుక్రవారమునాడు పాఠశాలకు పోవుట మాని వేసిరి. ప్రభుత్వమువారు వారి ఉత్తరువును పునరాలోచించి సరలా వారినే ప్రధానోపాధ్యాయునిగ నియమింపవలెనని విద్యార్థులెల్లరు ప్రభుత్వమువారికి తంతి యొసగియున్నారు

మైలవరం

సెప్టెంబరు 11:— మైలవరం స్థానిత్యానంద ఆశ్రమ స్థాపకులను శ్రీ సుబ్రహ్మణ్యశాసుగారు 7వ తేదీ మధ్యాహ్నం 3గం. లకు వారి ధర్మపత్ని నాగరత్నమ్మ 8 తేదీ 3 గం. లకు పరమపదించిరి. సుమారు 12 సంవత్సరములక్రిందట మైలవరంలో ఒక శ్రమం నిర్మించి దేవాలయములు (పాండురంగవిఠల్ వగయిరా) క్లబ్ కట్టించి కొంతకాలము నిత్యానంద యను పత్రికను నడిపి, హిందీపాఠశాలను కొంతకాలము నడిపి ఏకకాలమున మరణించిన యీదంపతుల యొక్క విచారసూచకముగ మైలవరంలో 8 తేదీన సంపూర్ణసంస్థాలు జరుపబడెను.

తాడేపల్లిగూడెం

సెప్టెంబరు 10:— ఆకనేలను గ్రామ కాపురస్తుడు కోనా భూపయ్య తన పిల్లలకు శీకాలు వేయించుటకు తిరస్కరించినందుకు 20/- లు జరిమానా, చెల్లించకపోతే 15 రోజులు సామాన్యఖైదు అనుభవించవలెనని యిచ్చటి స్థానిక సబ్ మేజస్ట్రేటుగారు మొన్న తీర్పునిచ్చిరి.

ఇచ్చటి సహకార పరపతి సంఘములలో ముఖ్యులుగ చాలాకాలము నుండి ప్రజాసేవ చేయుచున్న శ్రీ కోడే నారయ్యనాయుడుగారి ఫోటోను, ఆర్. వి. రామారావునాయుడు (ఏలూరు) పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు నిన్న సాయంత్రము భూమితనఖా బ్యాంకులో బహిర్గతపరిచిరి. ఆ సందర్భమున బ్యాంకువారు పురప్రముఖులకు శ్రీ నారయ్యగారి గౌరవార్థము గొప్పవిందు చేసిరి.

R.
అట్లాంటిక్ ప్రణాళికలో
ప్రెసిడెంటు రూజ్వెల్టుగారు నుడివిన
"దారిద్ర్య విమోచనము"
రేషనింగులో నెరవేరుచున్నది.
బాగా యోచించండి.

నాన్కో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది
మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్కో రబ్బర్ వర్క్సుకి పంపి జాగ్రత్త చేసుకొనండి.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరు.పోస్టు.తూ॥గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.
ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.

ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకొనండి
విడుదల అవ్వకముందు! **గుడ్డ తునకలు** సరకు కొద్దిగా మాత్రమే ఉన్నది!
గుడ్డలకంట్రోలు, మరియు ప్రస్తుత మార్కెట్టుపరిస్థితులను సమాలోచించుకుని, మా కంపెనీవారు యీదినువ గుడ్డతునకల రేట్లను పూర్తిగా తగ్గించినారు. ఇట్లాంటి అవకాశం మళ్లీ లభించదు. అంతేగాక దినువ తెలిపినధరలకు, యీ సరుకులు మీ కెప్పుడూ దొరకవు. ఈవిషయం గమనించి లాభాన్ని పొందండి.
ఈ దినువ సరకులమాత్రమే నిల్వయున్నవి. ఆర్డర్లు వరుసవారీగా సరకు సరఫరా చేయబడును. మీవంతు వచ్చేసరికి సరకు అయిపోతే, మా పూచీ లేదు. అందుకనే, మీ ఆర్డరు వెంటనే పంపుకోవాలి.
ఎం. బి. స్పెషల్ మిక్సు 431:—నవీన ఫ్యాషను, డిజైను గల పెద్ద పెద్ద తుంపులు ఇంగులో గలవు. మొరాకోస్, జార్జెట్, బోస్కీ, పటికీ, టఫేటా, సటిన్, సిల్-కి-ప్యాన్స్, పాప్లిను, చిన్టు, జాఫర్, వాయిల్, లాంగ్ క్లాతు, మస్లిన్, చౌకాగుడ్డ, జీన్, ట్విల్ మొదలైన సిల్కు, నూలుగుడ్డలు కలవు. ఇవిగాక యిందులో చీరెకు, నూటులకు పనికివచ్చే తుంపులుకూడ వున్నవి. తునకలు 2 నుంచి 15 గజాల పొడుగు వరకు నుండును. వెల 200 పౌ॥ రు. 1200/-, 100 పౌ॥ రు. 600/-, 50 పౌ॥ రు. 300/-, 20 పౌ॥ రూ. 122/-లు.
ఎం. బి. కాటన్ మిక్సు నెం. 432:—ఇందులో నూలుకలిగిన గుడ్డ లుండును. పాప్లిను, చిన్టు, జాఫర్, వాయిల్, మస్లిన్, లాంగ్ క్లాతు, చౌకాగుడ్డ, కోటుగుడ్డ, క్రమ్, జీన్, ట్విల్-షీటింగ్ వగైరాలు వుండును. ప్రతి తునక నాణ్యమైనది అందమైన డిజైను కలది. పొడవు 2 నుంచి 20 గజాలవరకు నుండును. వెల 200 పౌ॥ రు. 600/-, 100 పౌ॥ రూ. 300/-, 50 పౌ॥ రూ. 152/-, 20 పౌ॥ రూ. 62/-.
స్పెషలు నూలు మిక్సు నెం. 444:—ఇందులో నూలు కలిసినవి కలవు, పాప్లిను, చిన్టు, జాఫర్, వాయిల్, మస్లిన్, లాంగుక్లాతు, చౌకాగుడ్డ, కోటుగుడ్డ, క్రమ్, జీన్, ట్విల్ షీటింగ్ వగైరాలు కలవు. ప్రతి తుంపు నాణ్యమైనది. మంచి డిజైను గలది. 2 నుంచి 20 గజాలవరకు పొడవుగలది. వెల 200 పౌ॥ రూ. 686/-, 100 పౌ॥ రూ. 344/-, 50 పౌ॥ రూ. 178/-, 20 పౌ॥ రూ. 70/-.
షరా:—ప్రతి ఆర్డరుతో కనీసము, నాల్గవవంతు ఖరీదును ముందుగా పంపవలెను. మిగతా మొత్తము వి.పి.పి. లేక బ్యాంసుద్వారా వసూలుచేసుకొనబడును. ఆర్డరు పంపుకునేముందు దినువ అడ్రెసును బాగా గమనించి పంపుకొనుము.
MAISHI BROS.,
Whole Sale Cut-Piece Merchants, 73, Mirza Street. Bombay No. 3.



ఇండియా టైరు
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

'అపారమైన నిరర్థకవ్యయం'

కూలీలచే రాళ్లు కొట్టించుటకంటె చెరువులను మరమ్మతులు చేయించుట లాభదాయకం

శ్రీ నరసింహ దేవర సత్యనారాయణగారు

[రాయలసీమ క్షామముగూర్చి ఆంధ్ర పత్రికకు శ్రీ న. సత్యనారాయణగారు వ్రాసిన వ్యాసాలలో నాల్గవ వ్యాసం ఈ దినువ ప్రకటింపబడినది.]

ప్రభుత్వమువారు ప్రస్తుతము క్షామనివారణకై చేయించుచున్న పనులంతగ లృప్తికరముగ లేవు. క్షుధార్తులచే రాళ్లు కొట్టించి, కంకరతీయించుచున్నారు. మట్టిరోడు కొత్తని పోయించుచున్నారు. పాతరోడ్లు మరమ్మత్తుచేయించుచున్నారు. ప్రభుత్వమువారు రాయలసీమ క్షామజిల్లాలలో చేయించుచున్న పనులిం తేను. ఈ కంకరగుట్టలు పరచుటకు రోడ్లు సరిచేయుటకు నీళ్లెక్కడనుండి లేవు. త్రాగుటకే నీళ్లు కరువైనప్పుడు రోడ్లు పైకంకర పరచి పనిచేయుటకు నీళ్లెక్కడనుంచి వచ్చును. ఈ రాళ్లు కొట్టు పనియంతయు వృథా. రెండు లక్షలమంది కూలీలకు రాళ్లు కొట్టుచు కైనా సుత్తులు, గడ్డపారలు, పారలు యెక్కడనుంచి తెచ్చెదరు? పనిముట్లులేవు పశువాండ్రు తండోపతండములగా రోడ్లమీదన గట్లమీదను కూర్చుని కాలక్షేపము లేక కునికిపాట్లు పడుచున్నారు. రాళ్లు కొట్టడము తప్ప వేరేపనిలో వీరిని నియోగించు దారి లేదు. ఇక మట్టిరోడ్లగతి! ఈ రోడ్లు యెవరికిని యుపయోగపడునవికావు. ప్రస్తుతం భూములుమాత్రం ప్రభుత్వమువారు రైతువద్దనుంచి స్వాధీనము చేసుకొని కూలీలకు పని కల్పించుటకు యీ రోడ్లు వేయుచున్నారే గాని అవసర ముండికాదు. ఇచ్చటి కూలిజనము క్షామనివారణ పనులకి అలవాటు పడినవారగుటచే, పనిచేయనట్లు నటించెదరేగాని పని యేమియు బొత్తిగాసాగదు. పని చేయించు ప్రభుత్వోద్యోగులకు యీ సంగతి బాగా తెలియును. అనుదినము మస్తరు వేళకు నిర్ణీత జనసంఖ్య పుస్తకములు నిండును. కూలి సాయంకాలము యథావిధిగా బటువాడాయగును. కాని దినదినము కూలీలసంఖ్య, డబ్బు ఖర్చు, కనబడుచుండునే కాని, యింత ధన వ్యయముతో, యిన్ని లక్షల కూలిజనముతో, చేసినపని మాత్రము తృప్తికరముగా కంటికి కనబడదు. ఇది వృథా వ్యయము కాకపోయినను ఒక స్థానిక మహానీయుడు పలికినట్లు "Colossal waste" అపారమైన నిరర్థకవ్యయమని చెప్పకతప్పదు. క్షామపీడితులను పోషించుట తప్పనిగాని నిరర్థకవ్యయమని గాని చెప్పను. వ్యయపరచు విధానము మాత్రము బాధ్యతాయుతమైనదికాదని దృఢముగ చెప్పగలము.

చెరువులను రిపేరుచేయుదురా?

రాళ్లు రప్పలు కొట్టించుటకంటె యీ కూలిజనముచే, దుర్గంధయుతము లైన పట్టణాలు చెరువులను, బావులను, గుంటలను, గ్రామపరిసరప్రాంతములను బాగుచేయించి పరిశుభ్రపరిపించి గ్రామాలను వాసయోగ్యముగను, ఆరోగ్యవంతముగను చేయించవచ్చును. పాడుపడియున్న బ్రహ్మాండమైన వాపి, కూప, తటాకములను మరమ్మత్తు చేయించి యేరులమార్గములను, త్రిప్పి వర్షములు కురియునప్పుడు యీ తటాకములు నిండునట్లు చేయవచ్చును. శతశతాబ్దములనుంచి మట్టికొట్టి మెట్ట పేరుకొనిపోయిన బ్రహ్మాండమైన రాయలనాటి చెరువులన్నియు త్రవ్వించి నీరునిలచునట్లు చేయించవచ్చును. ఇనుము లేకపోవుటచేతను, సిమ్మెంటు అన్యథా యుపయోగపడుట చేతను, ప్రారంభించుటకు అవకాశము లేని తుంగభద్రాప్రాజక్టులూకు నివిధకాలువలను, పిల్లకాలువలను త్రవ్వించి ప్రాజక్టు పనిచేయు నాటికి వీటిని సంసిద్ధ పరిపించవచ్చును. ప్రభుత్వమువారి ధనముమాత్రము కోటానుకోట్లు వ్యయమగుచున్న దేశాని క్షామనివారణమునకు శాశ్వతములగు పనులేవియు జరుగకుండుట శోచనీయము. చెరువులేల త్రవ్వించి మరమ్మత్తు చేయించకూడదని ప్రశ్నించగా యివిప్రజలకుడిమరామ్మత్తు సంఘసమిష్టి బాధ్యతపై చేయవలసినదే గాని యీ క్షామనివారణనిధి నుంచి వ్యయపరుపగూడదని టెక్నికల్‌గా

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పేర్కొనుచున్నారు. ఇదియు యుద్యోగులు సెలవిచ్చిరట. అనుచే రివిన్యూ ప్రభుత్వోద్యోగులు యీ చెరువులనంక పోవుటలేదట! ఒక బ్రాంచి ప్రభుత్వోద్యోగులకు యింకొక బ్రాంచి ప్రభుత్వోద్యోగులకు సామరస్యము కుదురకపోవుటచే, ప్రభుత్వమువారి క్షామనిధినుంచి యీ ఫలప్రదమైనపనులకు వ్యయము కావుచున్న, పరిపాటులు లేకుండగా కూర్చోబెట్టి తీరభత్యము లేరోజునకారోజు లభించుచుండుటచే ప్రజాసామాన్యమునకు కాటకములు, కరువులు ప్రభుత్వమువారు తమ్ము రక్షించుటకే ఏర్పడినవని మూర్ఖపు ప్రజలనుకొనుచున్నారు. ఇది ప్రజలలో మరింత గోమరిపోతతనమును వృద్ధిచేయుట కుపకరించుచున్నది.

సోమరితనము

సాధారణముగా రాయలసీమలో విశేషము పాటుపడనక్కరలేకుండగ కొద్దిపాటి వర్షముతో మెట్టపైరులు పుష్కలముగా ఫలించును. కమ్మర్నీయలు క్రొప్పు, పుష్కలముగాపండును. అందుచే రైతు విశేషము పాటుపడువారుకారు. యిక్కడ ప్రతీతి. ఇప్పుడు వర్షమే లేకపోవుట మూలమున రైతులకు కూలీలకు అసలే పనిలేదు. పైగా ప్రభుత్వమువారు కొద్దిపాటి పనికే రోజునకు 5 లేక 6 అణాలు కూలి పోషించుచున్నారు. ఇందుచే కూలిజనమునకు సామాన్య రైతాంగమునకు యథేచ్ఛగా కూలికట్టుటచే మరింత సోమరితనము వృద్ధియైనది. కల్లంగడులు క్యాంపుల పరిసరప్రాంతములలో మూసివేయబడినను రహస్యముగా విక్రయమగుచునే యున్నది. దీనిని అరికట్టుట బ్రహ్మతరముగాదు. అందుచేత కల్లుపాటలు యీ ప్రాంతపు పల్లెలలో రెండురెట్లు మూడురెట్లు పెరిగినవని నిశ్చయముగా చెప్పిరి. ఒకజిల్లాకలెక్టరుగారు యథాలాభముగా మాట్లాడుచు కరవు క్షామపరిస్థితులు సంతానాభివృద్ధి ఎక్కువగా నున్నదని చెప్పి దేశహితాభిలాషులు వాస్తవముగా యీ ప్రాంతములో సంతాననిరోధము ప్రబోధించవలసి యున్నదని అభిప్రాయము వెలిబుచ్చిరి. అయితే బీదరికము వృద్ధియైనకొలది బీదసాదలలోనే సంతానవృద్ధియగుచున్నట్లు లెక్కలవల్ల బుజువగుచున్నది. భాగ్యవంతులలోను, భాగ్యవంతమైన దేశములలోని సంతానాభివృద్ధికి నిరోధము కలుగుచున్నది. అందుచే రాయలసీమలో సంతానము నిరోధించుటకు యీ సీమలో ఫలప్రదమైన పనులు కల్పించి నీటివనరులు వృద్ధిపరించి ఐశ్వర్యవంతముగా చేయుట మూలమునకే! దరిద్రమున్నంతకాలము జనసంఖ్యవృద్ధియేయగును, కాని తగ్గదు.

వ్యయవిధానం మారవలెను

రాయలసీమ క్షామనివారణకు ప్రభుత్వమువారిప్పు డవలంబించు విధానము మార్చుటని శాశ్వతముగా ఫలప్రదములగు పనులకు ధనము వినియోగించినగాని వారు వ్యయపరచు ధనమంతయు వృథాయగుచుండుటయేగాక, యితర ఫలప్రదములైన పనులకు విరోధము కల్గుచున్నది. జిల్లాబోర్డులవారి పనులకు, పి. డబ్ల్యు. డీవారి పనులకు యీ క్షామజిల్లాలలో పనివాండ్రు పోకపోవుటచే నిలిచిపోవుచున్నది. ఇందులకు ముఖ్యకారణము యుచ్చట నిర్ణీతమైన చేట్లకు పనులు చేయవలసియుండును. ఆ పని నిర్దేశప్రకారము చేయనిచో కిట్టదు. చేట్లప్రకారము పని కట్టగా చేయనిచో కోత వేయబడును. అందుచే యీ పనులలో కూలి కిట్టుటలేదు. గౌరవమైనను ప్రజలు పనిచేయకుండగా విస్తారము శ్రమపడకుండ గాయాండే ప్రభుత్వమువారి క్షామనివారణ పనులకే పోవుచున్నారు. గాని, కష్టపడి సంపాదించుకొనే పనులకు పోవుటలేదు. ఇది అనర్థదాయకము కాదా?

రాట్నపరిశ్రమ

రాయలసీమలో అనాదిగ నుండియు రాట్నపరిశ్రమ బహు అభివృద్ధిగా యున్నది. మిల్లుబట్టలేల్లు హెచ్చినదాటినుండియు ఖద్దరుబట్టలు పోటీకి నిలిచి బాగా అమ్ముడై పోవుచున్నవి. తాడిపత్రి తాలూకాలోను కర్నూలుజిల్లా కోయిలకుంట్ల ఆవుకుతాలూకాలలోను, బళ్ళారిజిల్లా ఆదోని ఎమిగనూరు ప్రాంతములలో వేలకొలది ప్రజలు రాట్నములపై నూలుతీయువారు కలరు. వీరలు గత సంవత్సరము కాటకమున్నను రోజునకు యింటివద్ద నీవపట్టున 4 లేక 5 అణాలు సునాయాసముగా నూలుతీసి సంపాదించుటచే క్షామనివారణ కేంద్రములకు పోక స్వశక్తిని ధనము సంపాదించుకొనుచుండిరి కాని మిల్లుబట్టలు చవుకైనవి. స్టాండర్డుబట్ట మీటరు చవకైనది. అందుచే ఖద్దరుబట్టకు విలువలేదు. శ్రమపడకుండగనే ప్రభుత్వమువారి క్షామనివారణకేంద్రములలో భుక్తికి పోరకుచుండుటచే రాట్నములనుమూలవైచి, నూలు తీయగల స్త్రీ పురుషులు యథేచ్ఛగా క్యాంపులలో చెరుచున్నారు. ఇక్కడ రోజునకు 5 లేక 6 అణాలు కిట్టుచున్నవి. ఇదుమూలమున చిరకాలమునుంచి భుక్తి పెట్టుచున్న రాట్నపరిశ్రమ, రాళ్లుకొట్టుపరిశ్రమ ముందట ఆగిలేక ఆగిపోయినది. ఇది యొక మహానర్థము.

ప్రభుత్వమువారు ముంగుసెలలోనైనను తమ తాబేదారులతో బాగుగ యోచించి యీ పనివాండ్రకు ఫలప్రదమైన పనులు పోషించి దేశమునకు ప్రజలకు శాశ్వతోపకారము జరుగునట్లు చేయవలయును. దూది విస్తారముగాపండే ఈప్రాంతములలో రాట్నములు దేశపు స్త్రీలకు ఈసమయములో సప్లయి చేసిన సునాయాసముగా యింటిదగ్గిర కూర్చొని కోట్లకొలది గజములబట్టకు నూలు సప్లయి ఈ కరువుదినములలో చేయగిలరు పురుషులు చెరువులు, కాలువలు త్రవ్వి నీటి ఆధారములను వృద్ధిపరచి దేశమును సుభిక్షము చేయగలరు. ఇట్టిపనులకు ప్రభుత్వమువారు ధనవ్యయము చేసిన శాశ్వతోపకారము జరుగును. ప్రజాప్రతినిధులతోకూడిన ప్రభుత్వమైనచో సక్రమాందోళనముచేత దృఢ్ఢము మార్చవచ్చును. నే డట్టిప్రభుత్వము లేదు. తలుస్తే అధ్యాయిజర్లుమాత్రము చేయుట కసాధ్యముకాదు. వింటే మంచిదేను. వినకపోతే చెబితివానిముందు శంఖారావమేను.

మద్రాసులో బియ్యం కంట్రోలు కేసులు

వర్తకులకు జరిమానాలు శిక్షలు

మదరాసు, సెప్టెంబరు 14:— దోపిడిపత్రి వెంకటసుబ్బరావుగారు, అన్నాపిళ్లివీధిలో బియ్యం వర్తకుడు పరిమైన రసీదులివ్వలేదను కారణమున జార్జిటవును మేజస్ట్రేటుగారిచే ఆహారధాన్యముల కంట్రోలు ఆర్డరుప్రకారం వేరువేరు నేరములకు మొత్తం రూ 8100 జరిమానా విధించబడెను. 1948 ఏప్రిలు మే మాసములందు యీతడు 8,271 బస్తాలు సరియైన రసీదులివ్వకుండా అమ్మినట్లు నేరము ఆరోపింపబడెను. అతనినుమస్తాలు రామచంద్రనాయుడుకి రూ 900, వేణుగోపాలశెట్టికి 600 జరిమానా విధించబడెను.

సరకు ఎంతవుందో అట్టిమీద రాసిబూపనందుకు దోగిపత్రి వెంకటసుబ్బరావుగారికి నెలలు ఖైదు, రూ 100 జరిమానా విధించబడెను.

గోవిందస్వామి అను చూళయి వర్తకుడు సెప్టెంబరు 4 వ తేదీన 22 బస్తాలు నిలవచేసి యుంచినందులకు 3 నెలలు శిక్ష విధించబడెను.

రాధాకృష్ణశెట్టి బోకు వ్యాపారస్తుడు జులయి 30 వ తేదీన సరకునిలవా లెక్కప్రచురించలేదను కారణమున 3 నెలలు శిక్షరూ 200 జరిమానా విధించబడెను.

రేషను డిపో యజమానికి శిక్ష

జార్జిటవునులో రేషనుకార్డులు గలవారు నిన్న మొన్న తాము రిజిస్టరు చేసుకున్న రుకాణాలు మూసివేయబడినందున బియ్యం కొరక్కయి బ్బందిపడిరి. ఆ దుకాణదారుడు కంట్రోలు ఉత్తరువు నుల్లంఘించినందుకై శిక్షింపబడెనని తెలిసెను. రేషనింగు ఆఫీసరు కార్డులు గలవారికి వేరొక కోట బియ్యం యిప్పించే యేర్పాటు చేసెను.

మద్రాసు నగర ఆరోగ్యం

మదరాసులో వరసువాకం సాలాయి చౌరాయందు గతవారం కలరా 5 దు గురికి వచ్చింది. అది యితరులకు ప్రాకకుండ నివారించబడెను. గత మూడురోజులలో ఎవ్వరికీ రాలేదు. తిరువత్తూరునుండి 10 కేసులు వచ్చినవి.

11 వ తేదీతో అంతమయ్యే వారమునందు సాలుకి వయ్యికి 82-5 చొ॥న మరణసంఖ్య యుండెను. పుట్టుకలసంఖ్య. 45-4

మదరాసులో నూతులు

మదరాసులోనున్న ప్రైవేటునూతులన్నియు కార్పొరేషనువారే వారిఖర్చుతో క్లోరినేటు (పరిశుభ్రపరుచు)పరిచేయనియు, లేకున్న డిఫెన్సరూలు 51 ప్రకారం ఆపని చేయించి ఖర్చు కార్పొరేషనుపద్దు వసూలు చేయుదురని మదరాసు ప్రభుత్వంవారు కార్పొరేషనుకి తెలియజేసిరి.

వంగరాష్ట్రంలో దారుణకాటకం

వివిధ ప్రాంతాలనుండి సహాయం

కలకత్తా, సెప్టెంబరు 13:— బెంగాల్ గవర్నరు కలకత్తా ప్రాంతంలో సహాయకేంద్రాలను నిన్న చూచివచ్చారు. నెల్లిచోటల్లా ఆహారం ఎల్లా ఇస్తున్నారో ఎవరికిస్తున్నారో మొదలైనవి విషయాలను విచారించారు.

సహాయసంఘవిన్నపం

నాటకసహాయసంఘంవారీక్రిందివిన్నపం ప్రకటించుట.

కొన్ని నెలలుగా ఆహారస్థితి క్లిష్టమైపోయింది బియ్యం లేక ప్రాణం పోనన్నాపోయింది కాదని మధ్యతరగతివారుటుంబాలవారెందరో ఎంతగానో దురపిల్లుతున్నారు. మప్పిహూడా దొరకక ఆకు, అలము తిని వ్యాధిగ్రస్తులగుచున్నారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు అసువులబాయుచున్నారు. ఈ అనాథప్రేతలకు సంస్కారము గూడా జరుగుటలేదు. బియ్యం కంటపడుటలేదు. పడినా సామాన్యులకు అవి అందుబాటులో లేవు.

తప్పిపోయిన పిల్లలు

కలకత్తాలో ఇంతవరకు తప్పిపోయిన పిల్లల సంఖ్య 211. అందు 25 గురిజాడ తెలిసింది. 91 మంది అనాథబాలురను పోలీసు స్టేషన్లకు చేర్చారు. 18 గురిని తల్లిదండ్రులకు అప్పచెప్పారు. మిగిలినవారిని ధర్మసంస్థలు పోషిస్తున్నయ్.

నగరంలో దొంగతనాలు హెచ్చినయ్ వాటి సంఖ్య 111 35 కేబుదొంగతనాలు, పట్టపగలు 50 కన్నపు దొంగతనాలు. రాత్రి 188 జరిగినయ్. ఈ నేరాలసందర్భాన అరెస్టులు 4,982 జరిగినయ్.

కేంద్రప్రభుత్వసహాయం

బెంగాల్ సివిల్‌సప్లయిల మంత్రి సుహ్రావర్దీగారు విమానంపై ఢిల్లీనుంచి ఇవాళ తిరిగి వచ్చారు. రవాణా సప్లయిల సందర్భములో భారతప్రభుత్వం చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నవనీ, ఢిల్లీ లాహోరులలో తాము హాజరైన సమావేశాల్లో బెంగాల్‌కు ఎల్లా అయినా సహాయం చెయ్యాలనే ఆత్రం తమకు కనిపించిందనీ చెప్పారు. రేపు బెంగాల్ శాసనసభ ప్రత్యేకబడ్జటు సమావేశంలో ఆహారస్థితినిగూర్చి ఒక ప్రకటన చేస్తారు.

30 లక్షలు వసూళ్లు

ఇంతవరకు బెంగాల్ రెడ్‌క్రాస్ నిధికి రూ 30 లక్షలు చేకూరెనయ్. నవంబరులోపున గవర్నరు విన్నపాన్ని అనుసరించి రూ 40 లక్షలు చేరగల వనుకుంటున్నారు.

బెంగాల్ ప్రభుత్వం అదివరకు ఉండే పిల్లల ఆశ్రమానికి తోడు ఇంకో ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఇందులో పని చేసే వాళ్లంతా ముస్లిములే.

బెంగాల్‌నుంచి వచ్చే 500 ముస్లింబాలురకు పంజాబ్ ముస్లింలీగు వసతిని ఏర్పరచదలచుకుంది. మాండాట్ నవాబ్‌గారీ ఏర్పాట్లు చూస్తున్నారు. బెంగాల్‌నుంచి వచ్చిన అనాథబాలురను ఆర్య ప్రాదేశిక సభవారు ఫెరోజ్‌పూర్ పంపారు.

సెప్టెంబరు 9 వ తేదీదాకా బెంగాల్ సహాయసంఘానికి 1,47,000 డబ్బువచ్చింది మొత్తంనూళ్ళు 4,05,000 అయినవి. ఆర్యప్రాదేశికసభవారు లాహోర్‌నుంచి 30 వేగన్ల పదార్థాలు పంపుచున్నారు.

అ. భా. కిసాన్ సంఘ అధ్యక్షుడు కార్యదర్శిగూడా బెంగాల్ కార్మికులకు తోడ్పడవలసిందని పంజాబుకార్మికులకు కర్షకులకు విన్నపం చేశారు.

సనాతనధర్మప్రతినిధిసభవారు బెంగాల్‌కు 11 వాగన్ల గోధుమ, బియ్యము నూ, రూ 12 వేలనగదును వసూలుచేసిరి.

ఢక్కాలో శవాలు

సెప్టెంబరు 11:— ఢక్కాలో ప్రతిరోజు వీధుల్లో క్షుదార్తులశవాలు కనిపిస్తున్నయ్. అందుచల్ల పుర పాలకసంఘంవారు ఈ శవాలను తీసెయ్యటానికి ప్రత్యేకసిబ్బందిని నియమించిందని బిటోఫర్డు ఆనుపత్రిలో సెప్టెంబరు 4 మొదలు 10 వరకు 168 మంది క్షుదార్తులను చేర్చారు, అందు ఆర్గురు మరణించారు.

నౌఖాలీలో మరణాలు

నౌఖాలీ, సెప్టెంబరు 11:— ఆహారస్థితి కటకట అయినప్పటినుంచీ రోజుకు నౌఖాలీలో 12 శవాలైనా కనిపిస్తున్నాయ్. ఖాదేమత ఇస్లాం సమితివారు అంత్యక్రియలు జరిపిస్తున్నారు. ఎక్కడా బియ్యపుగింజ కంటబడుటలేదు. ఆధికారులు కొట్టుకొట్టు నిల్వలకోసం గాలించి వెదుకుతున్నారు.

కుల్నాలో కరవు

సెప్టెంబరు 12:— కుల్నాలో బియ్యానికి నానాతిప్పలు పడుతున్నారు. రోజురోజు కూలికొరకు నేతగుడ్డ పస్తుపడి ఉండాల్సి వస్తోంది.

గణపతి నవరాత్రులు

శ్రీ భీమశంకరరావుగారి సంగీతం

మద్రాసు, సెప్టెంబరు 14:— ఆంధ్రపత్రికాకార్యాలయంలో ఏటేటా జరుగుచున్నస్తున్న శ్రీ గణపతి నవరాత్రోత్సవాలు ఈ యేడు కూడా యథావిధిగా జరిగినవి. నిన్నటితో సమాప్తమైనవి. శ్రీ సిద్ధివినాయకునకు పూజలు, పురస్కారాలు, మహానైవేద్యమూ వగైరాలన్నీ ప్రతినిత్యమూ సాంగోపాంగముగా జరిగినవి.

ఈ ఉత్సవసందర్భంలో నిన్నటిదినము సాయంకాలము కార్యాలయ భవనంలోనే ఒక పాటకచేరీ జరిగింది. బెజవాడవాస్తవ్యులైన శ్రీ సి. హెచ్. భీమశంకరంగారు తమ మృదుమధురమైన గాత్రంతో రెండుగంటలసేపు హిందూస్థానీ సంగీతం పాడి, సభ్యులను ఆనందింపజేశారు. సదరు సమావేశానికి కార్యాలయోద్యోగులేకాక చాలమంది పురప్రముఖులుకూడ హాజరైయుండిరి. భీమశంకరరావుగారు సుమారు 20యేండ్ల యువకుడు. పూనాలో 5, 6 సంవత్సరాలపాటు సుప్రసిద్ధులైన శ్రీ వినాయకరావు పట్వర్ధన్‌గారి వద్ద గురుకుల ప్రూపచేసి శాస్త్రీయమైన హిందూస్థానీ సంగీతాన్ని చక్కగా అభ్యసించినారు. మంచి సాధన చేసి, హాయిగా పాడగల కౌశలం కూడ అలవరచుకొన్నారు. ఆంధ్రదేశంలో హిందూస్థానీ సంగీతంపైన మంచి అభిరుచి కలిగించడానికి ఇటువంటి యువకులు గట్టిగా ప్రయత్నించవలసి యున్నది.

ఆంధ్రపత్రికాధిపతులు భీమశంకరంగారికి యథోచితమైన సన్మానంచేసి గౌరవించినారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు భీమశంకరంగారి కళాకౌశలాన్ని గురించి వివరించిన మీదట సభ సమాప్తమైంది.

కానులగిరాకీ

మదరాసులో చిల్లర కానులు లభించుట కష్టంగానున్నందున, కార్పొరేషను అధికారులు తమ శిబ్బందికి నెలజీతాలలో అరణాకు తగ్గినపైసలు యివ్వకుండాను, అరణాకు మించిన పైసలు అణాగా యిచ్చుటకును తలపెట్టిరి. ఈ విషయం వచ్చేసభలో చర్చించినపిమ్మట నిర్ణయించబడును.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 14:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	85-8-0 88-10-0
,, బజారుధర ,,	93-8-0 94-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు	
గలది 1-కి చెక్కురకం	175-0-0
ఎక్స్‌పెల్లర్	180-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల	
డబ్బా 1-కి	16-6-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌ	
నులు గలది 1-వరకం	210-0-0

చక్కెర

కాన్పూరు	43-15-8 46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 14 —		1-0 గం.
పవరను 1-కి	(టోకు ధర)	52 8-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-12-0
పెట్లా బంగారు	(తులం)	73-8-0
పీమువెండి తులము 100-కి	(రెడి)	117-0-0
వెండి తులం 1-కి		1-3-0

ప్రాణం పోకముందునే నక్కలుపీకుట

మోగ్రాబజార్, సెప్టెంబరు 10:— నిన్నరాత్రి ఒకడు శోషిల్లి కదలలేని స్థితిలో రోడ్ ప్రక్కన పడిపోయాడు. అర్ధరాత్రివేళ ఒక నక్కవచ్చి కాలుపీకుతోంది. పీడితుని మరణార్తధ్వనం వినివచ్చి పధికుడొకడు నక్కను తరిమాడ చివరకు ఆ మందభాగ్యుడికి నక్కబాధ తప్పినా మృత్యుబాధ తప్పలేదు.

ఒరిస్సా ప్రధానిచర్య ఖండన

బరంపురం, సెప్టెంబరు 13:— ఒరిస్సాలోనే కాటకం ప్రబలమై ప్రజలు తిండిలేక చస్తూంటే ఒరిస్సాప్రధాని కలకత్తాకు 4 లక్షల మణుగుల బియ్యం పంపుతానటం ఘోరమనీ, ఎసుమతిని అపుచేయించవలసిందనీ బరంపురం పౌరసభవారు తీర్మానించారు.

శ్రీ న్యాయపతి బలరామదాసు (అడ్వొకేట్) గారు అధ్యక్షత వహించారు.

బియ్యం మణు 1 కి రు 40-70 లు

పాబ్నా ప్రాంతాలలో బజారులో బియ్యం లభించుటలేదు. మదంపూరులో అక్రమవ్యాపారస్తులు మణుగు రు 43 లు చొ॥న విక్రయిస్తున్నారు కోయిల్లాలో రూ. 70 ల చొ॥న విక్రయిస్తున్నారు.

తావలెను
నెలకు రూ. 150/-లు సంపాదించుకొనండి.
ఈ దినువ వాటికి ఆంధ్రదేశంలో అంతటా స్టాకిస్టులు, ఏజెంట్లు కావలెను.
బెల్లము, బెల్లపుపొడి, నెయ్యి, వేరుశెనగనూనె, యెక్సుపెల్లరు వేరుశెనగపిండి, పసుపు, సులభంగా అమ్ముడుపోవు తదితర సరకులకు.
వివరాలకు 0-2-0 స్టాంపులతో సహా వ్రాసుకొనుడు.
భారత్ మాతా యునైటెడ్ కార్పొరేషను,
రంగైగౌండర్ వీధి, కోయంబత్తూరు.
BHARAT MATHA UNITED CORPORATION,
Rangai Gownder Street, COIMBATORE.

పునర్యౌవనం పొందేదెట్లా?
రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తికాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)
పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.
నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.
అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.
స్టాకిస్టులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.
Get Back the Happy Days OF YOUTH IN 7 DAYS BY FORCE OF REJUVINE COURSE

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!
..."సిజర్స్" సిగరెట్లు త్రాగక పోవడంవల్ల. సిగరెట్లు కాల్చుటంలో విచక్షణ గలవారందరికి అవి నంవత్సరాలనుండి అత్యంత ప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచిసిగరెట్లని వారికి తెలుసును.
3 అణాలకు 10

WILLS's
SCISSORS CIGARETTES
S/143A

చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగానున్నను, పూర్తిచెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరములవలనగాని, సరములబలహీనతవలనగాని గొంతునపవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధమునుచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 10 పోస్టేజి వేరు.
ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0
మన ఆంధ్రులెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునసే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమందు తరుగలేనివారును, అనేకభాషలు తెలుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివిననే భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాతిలోపైండు. రు 6/- ముందే పంపిరైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులంభరించి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.